

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 31, జూలై 2025 | 16 పేజీలు


## నిబంధనల ప్రకారం పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు చేయాలి



కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

16వ పేజీలో...

## బీసీ రిజర్వేషన్ల బిల్లుపై .. ఆందోళనం



### 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

- ఢిల్లీకి తరలేందుకు సిద్ధమవుతున్న బీసీలు
- అందరి మద్దతు కూడగడుతున్న ప్రభుత్వం
- కోర్టును గడువు కోరే యోచనలో ప్రభుత్వం
- బిజెపి నేతలు సహకరించాలంటున్న బీసీ సంఘాలు
- ఆగస్టు 8న కరీంనగర్లో బీసీ గర్జనకు నిర్ణయం



2వ పేజీలో...

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల కు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి శాసనసభలో ఆమోదం తెలిపింది. బీసీలకు ఇచ్చిన మాట నిలుపు కుంది. కానీ కేంద్ర ప్రభుత్వం బిల్లు ఆమోదానికి అనుమతి ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయిం చింది. సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు త్వరగా ఆమోదించేందుకు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టింది.

## కోనరావుపేట ఒడ్డెర కాలనీలో ప్రబలిన జ్వరం

20 రోజులుగా పెరుగుతున్న జ్వరాలు..

ఇద్దరికి డెంగీ నిర్ధారణ



16వ పేజీలో...

కోనరావుపేట మండల కేంద్రంలో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. గత ఇరవై రోజులుగా వడ్డెర కాలనీలో ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారు. వీరిలో ఇద్దరికి డెంగీగా నిర్ధారణ అయినట్లు తెలిసింది. కోనరావుపేట మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో సుమారు 20 మంది జ్వరాలతో బాధపడుతున్నారు. గత 20 రోజుల నుంచి ఒకరి తర్వాత మరొకరు జ్వరాల బారిన పడుతున్నారు.

ప్రభాతవార్త కొనరావుపేట

## మావోయిస్టు వారోత్సవాలపై పోలీసుల నిఘా

2వ పేజీలో...



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: గత రెండు సంవత్సరాలుగా దేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్, ఒరిస్సా, జార్ఖండ్, మహారాష్ట్ర ప్రాంతాలలోని మైదా న ప్రాంతాలు, దండకారణ్యాలను భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీస్ భద్రత బలగాలు ఆపరేషన్ కగార్‌లో భాగంగా అడవులను జల్లెడ పడుతుండడంతో ఒక్క యేడాదిలోనే 600మంది పై చిలుకు మావోయిస్టులు పదుల సంఖ్యలో భద్రత బలగాలు ఎదురుకాల్పులు మృత్యువాత పడ్డారు.

## ఏసీబీ వలలో పంచాయతీరాజ్ ఏఈ





- జగిత్యాలలో ఏసీబీ అధికారుల దాడులు
- రోడ్డు క్వాలిటీ కంట్రోల్ విషయమై కాంట్రాక్టర్ వద్ద డబ్బులు డిమాండ్.. 7 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీరాజ్ శాఖ ఏఈ .. అనిల్ కుమార్ కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టుకు తరలింపు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కాంట్రాక్టర్ చేసిన పనులకు క్వాలిటీ కంట్రోల్ ధ్రువ పత్రం ఇవ్వడానికి పంచాయతీరాజ్ శాఖ ఏఈ లంచం డిమాండ్ చేయగా లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు ఏఈ అనిల్ కుమార్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసు నమోదు చేసి ఏసిబి కోర్టుకు తరలించిన సంఘ టన బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది.

2వ పేజీలో...

# బీసీ రిజర్వేషన్ల బిల్లుపై అయోమయం..

**42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం**

**కార్యాచరణ ప్రకటించిన కాంగ్రెస్**

**ఢిల్లీకి తరలేందుకు సిద్ధమవుతున్న బీసీలు**

**అందరి మద్దతు కూడగడుతున్న ప్రభుత్వం**

**కోర్టును గడువు కోరే యోచనలో ప్రభుత్వం**

**బిజెపి నేతలు సహకరించాలంటున్న బీసీ సంఘాలు**

**ఆగస్టు 8న కరీంనగర్లో బీసీ గర్జనకు నిర్ణయం**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి శాసనసభలో ఆమోదం తెలిపింది. బీసీలకు ఇచ్చిన మాట నిలుపుకుంది. కానీ కేంద్ర ప్రభుత్వం బిల్లు ఆమోదానికి అనుమతి ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సెప్టెంబర్ 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో బీసీ రిజర్వేషన్ల బిల్లు త్వరగా ఆమోదించేందుకు రాష్ట్ర ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే ఈనెల 28న జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఆందోళన కార్యక్రమం కార్యాచరణను ప్రకటించింది. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, బీసీ సంఘాల నేతలు ఢిల్లీ తరలి వెళ్లి ఆందోళన చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. అవసరమైతే ఇండియా కూటమి ఎంపీలను సైతం మద్దతు తీసుకొని ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నారు. రాష్ట్ర క్యాబినెట్ సుదీర్ఘ చర్చల అనంతరము ఆందోళన కార్యక్రమం కార్యచరణ ప్రకటించింది. బీసీ సంఘాలన్నీ ఈ ఆందోళనకు మద్దతు తెలుపుతున్నాయి. అధికార పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలతో పాటు బీసీ సంఘాల నేతలు కూడా ఢిల్లీ వెళ్లేందుకు సమాయత్తమవుతున్నారు. ఆగస్టు 5 నుంచి 7 వరకు మూడు రోజులపాటు ఢిల్లీలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందున ఉమ్మడి జిల్లాలోని బీసీ సంఘాల నేతలు ఆందోళనలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీలకు అతీతంగా బీసీలంతా కథం తొక్కనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలంటే రిజర్వేషన్లను సాధించుకోవాలి. వచ్చిన అవకాశాన్ని చేజార్చుకోకుండా ఉండేందుకుగాను కాంగ్రెస్ ప్రకటించిన కార్యాచరణ ప్రకారం ఢిల్లీ చేరేందుకు సన్నాహాలు ప్రారంభించారు. బీసీల రిజర్వేషన్ల సమస్య ప్రభుత్వానికి సవాల్ గా మారింది. ఆగస్టు 5న పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఎంపీలతో వాయిదా తీర్మానం చేయనున్నారు. ఆగస్టు 6న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు బీసీ సంఘాల నేతలు చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి జంతర్ మంతర్ వద్ద ధర్నా చేపట్టనున్నారు. ఆగస్టు 7న రాష్ట్రపతితో సమావేశమై బిస్ రిజర్వేషన్ల పెంపు బిల్లుల ఆమోదానికై విన్నవిస్తారు. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బీసీల రిజర్వేషన్లకు సంబంధించి కాంగ్రెస్ ఎంపీల ద్వారా వాయిదా తీర్మానము ఇవ్వాలని తీర్మానించారు. బీసీలు సుదీర్ఘ పోరాటం చేసి 42 శాతం రిజర్వేషన్లు సాధించుకున్నారు. విద్యా, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రతిపాదించిన రెండు బిల్లులను గత మార్చి 17న రాష్ట్ర శాసనసభ, మార్చి 18 న శాసనమండలి ఆమోదించాయి. ఈ రెండు బిల్లులను మార్చి 22న రాష్ట్ర గవర్నర్ ఆమోదం కోసం ప్రభుత్వం పంపించింది. ఆ తర్వాత మార్చి 30న రాష్ట్రపతి ఆమోదానికి పంపారు. నాలుగు మాసాలైనా ఈ బిల్లులపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఇక కాంగ్రెస్ ఆందోళన కార్యక్రమానికి కార్యాచరణ రూపొందించింది. స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లుతో ముడిపడి ఉండటంతో ఇక కేంద్రంపై ఒత్తిడి తేక తప్పడం లేదు. రిజర్వేషన్లు కూడా త్వరలోనే ప్రకటించాల్సి ఉంది. రాష్ట్రపతి బిల్లు ఆమోదిస్తేనే రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయటము ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుంది. ఆగస్టు 7న ఆందోళన కార్యక్రమాలు ముగియగానే మరోసారి క్యాబినెట్ సమావేశం నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోనుంది. అవసరమనుకుంటే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కొంత గడువు ఇవ్వాలని కోర్టును కోరేందుకు ప్రభుత్వము యోచిస్తుంది. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలపటంలో జాప్యం జరిగితే సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించేందుకు సాధ్యపడకపోతే ప్రభుత్వం కోర్టును గడువు కోరే యోచనలో ఉంది. బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికై రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు సహకరించాలని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారానికి మార్గం సుగమం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, బీసీ సంఘాల నేతలు కోరుతున్నారు. రాష్ట్రంలో ఇరువురు కేంద్ర మంత్రులు రాజ్యసభ సభ్యులు, బిజెపి ఎమ్మెల్యేలు ఉన్నందున రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికి చొరవ చూపాలంటున్నారు. విమర్శలు మాని సమస్య పరిష్కారానికి సహకరించాలంటున్నారు. కాగా బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ తో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 8న కరీంనగర్లో బీసీ గర్జన నిర్వహించేందుకు ఆ పార్టీ నిర్ణయించింది. ఈనెల 29న హైదరాబాదులోని తెలంగాణ భవన్లో బీసీ నాయకులంతా సమావేశమై నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు భారత రాష్ట్ర సమితి సమాయత్తమవుతుంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని భారత రాష్ట్ర సమితి నాయకులు డిమాండ్ చేస్తూ త్వరలో టిఆర్ఎస్ బీసీ ప్రతినిధులు ఢిల్లీకి వెళ్లి రాష్ట్రపతిని కలవనున్నారు. బీసీలకు పూర్తి మద్దతు ఇస్తూ తమ వంతు కృషి చేస్తామని టిఆర్ఎస్ నాయకులు అంటున్నారు. ఒకవైపు బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదానికి ప్రభుత్వము కేంద్రంపై ఒత్తిడి తెస్తుండగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏర్పాట్లు ప్రారంభించింది. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. ఒకే వార్డులో కుటుంబ సభ్యుల ఓట్లు అన్ని ఉండేవిధంగా ఓటర్ల జాబితాలను రూపొందిస్తున్నారు. బ్యాలెట్ పేపర్లు ప్రింటింగ్ చేయిస్తున్నారు. ఎన్నికల సిబ్బంది నియామకం పై దృష్టి సారించారు. సర్పంచులు, జడ్పీ, జడ్పిటిసి, ఎంపీటీసీల స్థానాలను ఖరారు చేస్తూ ప్రకటించారు. ముందుగా ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆ తర్వాతే సర్పంచ్ ఎన్నికలు జరిగే అవకాశం కనిపిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి పదవులను పొందా లని బీసీలు ఎంతో ఆశతో ఉన్నారు. 42 శాతం రిజర్వేషన్లు ఎన్నికల్లో అమలు జరగకపోతే మరో ఐదు ఆరు సంవత్సరాలు వేచి చూడాల్సి న పరిస్థితి ఏర్పడుతుంది. ఈ క్రమంలోనే 42శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలు జరిగేలా పోరుకు సిద్ధమవుతున్నారు.





# ఏసీబీ వలలో పంచాయతీరాజ్ ఏఈ

**జగిత్యాలలో ఏసీబీ అధికారుల దాడులు**

**రోడ్డు క్వాలిటీ కంట్రోల్ విషయమై కాంట్రాక్టర్ వద్ద డబ్బులు డిమాండ్**

**7 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీరాజ్ శాఖ ఏఈ**

**అనిల్ కుమార్ కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టుకు తరలింపు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కాంట్రాక్టర్ చేసిన పనులకు క్వాలిటీ కంట్రోల్ ధ్రువ పత్రం ఇవ్వడానికి పంచాయతీరాజ్ శాఖ ఏఈ లంచం డిమాండ్ చేయగా లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు ఏఈ అనిల్ కుమార్ ను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని కేసు నమోదు చేసి ఏసిబి కోర్టుకు తరలించిన సంఘటన బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. కరీంనగర్ ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పంచాయతీరాజ్ శాఖ లో క్వాలిటీ కంట్రోల్ కార్యాలయం లో అనిల్ కుమార్ అనే వ్యక్తి ఏ ఈ గా పనిచేస్తున్నాడు. కాగా కోరుట్ల పట్టణానికి చెందిన కాంట్రాక్టర్ వెంకటేశం గత నాలుగు సంవత్సరాలుగా తను నిర్మించిన వివిధ పనుల బిల్లు 13,85,000 రూపాయల బిల్లు కోసం క్వాలిటీ కంట్రోలర్ అనిల్ ను సంప్రదించగా చేసిన పనులకు క్వాలిటీ కంట్రోల్ ధ్రువ పాత్రలు ఇవ్వడానికి 18 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు.దీంతో వెంకటేశం అన్ని డబ్బులు నావల్ల కావని 10000 రూపాయలు ఇస్తానని ఏ ఈ అనిల్ కుమార్ తోఒప్పందం చేసుకున్నాడు. మొదటగా మూడు వేల రూపాయలు ఏఈ అనిల్ కుమార్ కు మూడు రోజుల క్రితం అందజేశాడు.మిగతా 7వేల లడబ్బుల కోసం కాంట్రాక్టర్ వెంకటేశును వేధించగా, వెంకటేశం చేసేదిలేక కరీంనగర్ లో ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ఏసీబీ అధికారులు సూచనల మేరకు మొదటగా అధికారులు ఇచ్చిన ఏడువేల రూపాయలు తీసుకొని పంచాయతీరాజ్ కార్యాలయానికి వచ్చి క్వాలిటీ కంట్రోల్ ఏఈ అనిల్ కుమార్ కు 7000 వేలు అందజేశాడు .అక్కడే ఉన్న ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా ఏ ఈ అనిల్ కుమార్ ను పట్టుకొని విచారించి కేసు నమోదు చేసి కరీంనగర్ ఎసిబి కోర్టుకు తరలించినట్లు పేర్కొన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసి ఇబ్బందులకు గురి చేసిన ఏసీబీ అధికారులను సంప్రదించాలని ఏసిబి డీఎస్సీ విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ దాడులలో ఏసీబీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మావోయిస్టు వారోత్సవాలపై..

# పోలీసుల నిఘా..

## వాహనాల విస్తృత తనిఖీలు..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** గత రెండు సంవత్సరాలుగా దేశంలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, చత్తీస్ఘడ్, ఒరిస్సా, జార్ఖండ్, మహారాష్ట్ర ప్రాంతాలలోని మైదాన ప్రాంతాలు, దండకారణ్యాలను భారత ప్రభుత్వ ఆధేశాల మేరకు పోలీస్ భద్రత బలగాలు ఆపరేషన్ కగార్లో భాగంగా అడవులను జల్లెడ పడుతుండడంతో ఒక్క యేడాదిలోనే 600 మంది పై చిలుకు మావోయిస్టులు పదుల సంఖ్యలో భద్రత బలగాలు ఎదురుకాల్పులు మృత్యువాత పడ్డారు. ఇది ఇలా ఉండగా ప్రతి సంవత్సరం మావోయిస్టు పార్టీ కేంద్ర, రాష్ట్ర కమిటీల ఆధేశాల మేరకు ప్రజాపోరులో మృతి చెందిన వారి కోసం జూలై 28వ తేది నుండి ఆగష్టు 3వ తేది వరకు వారం రోజుల పాటు అమరవీరుల సంస్మరణ వారోత్స వాలు నిర్వహిస్తుంటారు. అందులో భాగంగానే ఈ యేడు సైతం మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీలు అమరవీరుల సంస్మరణ వారోత్స వాలు నిర్వహించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో మావోయిస్టుల ప్రాభల్య, వారి కదలికలు ఉన్న ప్రాంతాలలో పోలీస్ భద్రత బలగాలు వారం రోజులు ముందుగానే సెర్చ్ అపరేషన్ మొదలు పెట్టాయి. చత్తీస్ఘడ్, తెలంగాణ, మహారాష్ట్ర, జార్ఖండ్, ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దుల్లో పోలీసు భద్రత బలగాలు వచ్చి, పోయే వాహనాలను రేయింబగళ్లు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. అందులో భాగంగానే రెండోవ రోజు చత్తీస్ఘడ్, తెలంగాణ రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న పేరురు పోలీస్ స్టేషన్ పరిధిలో టేకులగూడెం గ్రామ శివారులో పేరురు పోలీసులు ఎన్హెచ్ 163 జాతీయ రహదారిపై ఇరురాష్ట్రాలకు వచ్చి, పోయే వాహనాలను బుధవారం ముమ్మరంగా తనిఖీ చేసారు. దీనితో పరిసర ప్రాంతాలలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ఇది ఇలా ఉండగా కరీంనగర్ పాత జిల్లా పరిధిలో మహాదేవ్పూర్, ముకు నూర్, నీలంపల్లి, మహారాష్ట్ర, చత్తీస్ఘడ్ సరిహద్దుల్లో మావోయిస్టుల వారో త్సవాలు జరిగే అవకాశం ఉందన్న పక్కా సమాచారంతో పోలీసు బలగాలు మహాదేవ్పూర్, కాళేశ్వరం ప్రాంతాలలో అటవి ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. ఇప్పటికే అపరేషన్ కగార్తో వందలాది మంది మృతివాత పడ్డ మావో యిస్టులు అతలాకుతలమైపోయిన క్యాడర్ వారోత్స వాల సందర్భంగా ఎక్కడై న, ఎద్దైన దుశ్చర్యలకు పాల్పడే ప్రమాదం పొంచి ఉందన్న సమాచారంతో పోలీసులు డేఘా కన్నుతో నిఘా వేసి తనిఖీలను ముమ్మరం చేసాయి.

# నూతన రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది

**నాలుగు నెలల క్రితమే చందుర్తి మోత్కురావుపేట రోడ్డు నిర్మాణానికి అనుమతులు వచ్చాయి.. నేను పట్నంలో ఉండి రాజకీయాలు చేసేవాడిని కాదు.. నిత్యం ప్రజల్లో ఉండే వాడిని బిజేపి బిఆర్ఎస్ వారు.. కనీసం కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ పనులు ఎందుకు ప్రారంభం చెయ్యలేదు : రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**మేడిపల్లి/ భీమారం ప్రభాతవార్త :** గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, నిరంతర ప్రక్రియగా నూతన రేషన్ కార్డుల జారీ కొనసాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తో మేడిపల్లి మండల కేంద్రంలో పిఎన్ఆర్ గార్డెన్స్ లో, భీమారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగాప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రజల జీవనంలో రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ మని కరెంట్ కనెక్షన్ , ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగ పడుతుందని కలెక్టర్ తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, ఎవరైనా అర్హులు దరఖాస్తు చేసుకుంటే వెంటనే పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామని అన్నారు. రేషన్ కార్డు పేద ప్రజల జీవితంలో చాలా కీలకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా ఒక పేద కుటుంబానికి రేషన్ కార్డు, ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు మంజూరు చేస్తున్నామని అన్నారు..పేద ప్రజలకు కూడా అటువంటి సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేయడం ఉగాది నుంచి ప్రారంభించామని, రేషన్ కార్డ్ ప్రాముఖ్యత గణనీయంగా పెరిగిందని అన్నారు...నాలుగు నెలల క్రితమే చందుర్తి మోత్కురావుపేట రోడ్డు నిర్మాణానికి అనుమతులునాలుగు నెలల క్రితమే చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి అనుమతులు తీసుకురావడం జరిగిందని ప్రభుత్వ విప్ తెలిపారు.. కానీ కొందరు కావాలని రోడ్డు నిర్మాణానికి అనుమతులు చేయలేమని అంటున్నారని, వాస్తవం తెలుస్కిని మాట్లాడాలని అన్నారు... గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ బిజెపి వారు కనీసం అటవీ శాఖ అనుమతులు తెకుండ ఎం చేశారని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మొదటి సంవత్సరంలోనే అటవీ శాఖ అనుమతలు తెచ్చామన్నారు.. మేడిపల్లి మండలానికి జూనియర్ కళాశాల తీసుకురావడం జరిగిందని గత పది సంవత్సరాల్లో మీరు అది కూడ ఎర్పాటు చేయలేక పోయారని అన్నారు.ఇప్పటికే రూ. 7 కొట్ల 50 నిధులు కేటాయించడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయనీ పేర్కొన్నారు.. మేం ప్రతిదానికీ సమాధానం తప్పకుండా చెప్తాం అన్నారు. పట్నంలో ఉండి రాజకీయాలు చేయడం లేదని నిత్యం ప్రజల్లో ఉంటున్నామన్నారు.. సర్పంచ్ ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో తమ ఉనికిని కాపాడుకోవడం కోసం చేస్తున్నా వాటిని తిప్పి కొట్టాలని అన్నారు.. కేవలం మేమూ ఎన్నికల్లప్పుడే రాజకీయం చేస్తానని ప్రతీ సారి రాజకీయం కాదన్నారు. మీకు చేతనైతే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు తేవాలని అభివృద్ధిలో సహకరించాలని పేర్కొన్నారు. వెనుకబడిన వేములవాడైన అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు పోతున్నామని తెలిపారు..ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని మొన్నటి రోజునే 200 కోట్ల ఉచిత బస్సు ప్రయాణం చేసుకున్నామన్నారు.. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.

# రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి ఏర్పాట్లు

◆17ఎల్, 27ఎల్ క్రింద పాలకుర్తి, అంతర్గాం మండలంలోని

◆13 వేల 396 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ

◆ఆగస్టు 3న జిల్లాలో నీటిపారుదల శాఖ మంత్రి పర్యటనకు అవకాశం

◆జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

◆రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

అంతర్గాం మండలం ముర్మూరులో ఆయకట్టు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలం గోలివాడ గ్రామంలో క్రీడా ప్రాంగణం, అంబేద్కర్ చౌరస్తాలో మైదానంలో రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి చేస్తున్న ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, అంతర్గాం మండలం ముర్మూరు ప్రాంతంలో ఎస్ఆర్ఎస్పి కాల్వలు 17ఎల్, 27ఎల్ క్రింద పాలకుర్తి, అంతర్గాం మండలంలో ఉన్న 13,386 ఎకరాల చివరి ఆయకట్టు భూములకు స్థిరీకరణ కోసం నిర్మించిన రామగుండం ఎత్తిపోతల పథకం పూర్తయిందని, ఈ ప్రాజెక్టును నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 3న పెద్దపల్లి జిల్లాలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇతర మంత్రుల పర్యటనకు అవకాశం ఉందని, రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం, నూతన రేషన్ కార్డుల పంపిణీ, మహిళా శక్తి సంబరాలు వంటి కార్యక్రమాలను ఒకే చోట నిర్వహించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి



రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, ఎల్లంపల్లి ఈఈ స్వామి, తహశీల్దార్లు రవీందర్, ఈశ్వర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారంలో చొరవ చూపాలి

## జిల్లా ఎస్పి అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



కేసుల పరిష్కారంతోపాటు పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో బుధవారం ఈ సంవత్సరం గడిచిన 6 నెలలో అన్ని పోలీస్ స్టేషన్ల మరియు ఇతర కార్యాలయాల పనితీరుపై, అన్ని రకాల నేరాల హెచ్చుతగ్గులపై సమీక్షి ంచిన ఎస్పి గారు, గత సంవత్సరంతో పోలిస్తే ఏ నేరాలు పెరిగాయో వాటి కారణాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపైనా సమీక్షి ంచి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.... గడిచిన ఆరు నెలల్లో పోలీస్ స్టేషన్ యొక్క పనితీరును, కేసుల చెదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న ఆరు నెలల్లో మరింత దృఢ నిశ్చయతో పనిచేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. డిఎస్పి లు, సి. ఐ లు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు యొక్క స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షి స్తూ సంబంధిత ఎస్.ఐలకు కేసుల దర్యాప్తు కు సంభందించి సూచనలు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా మహిళల భద్రతే లక్ష్యంగా పని చేయాలని మహిళలు చిన్నపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ,ఎలాంటి దాడులకు పాల్పడిన వారిపై చట్టపరం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చె నెలలో ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఎస్.ఐ లు, ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షి ంచాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే తగిన కార్యాచరణ ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కింద కేసులు నమోదు అయన వ్యక్తులు, భూతగాదాల విషయంలో, పాత కక్షలు మనసులో పెట్టుకుని నేరాలు చేసేవారిని మరియు నేర స్వభావం కలిగిన వ్యక్తులను పోలీస్ స్టేషన్ ల వారిగా గుర్తించి బైండోవర్ చేయాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలు అయిన మట్కా, ఇసుక అక్రమ రవాణా, పేకాట,గుడుంబా, పి డి ఎస్ రైస్, వాటి పై నిఘా ఉంచి దాడులు నిర్వహించి అరెస్ట్ చేయాలని సూచించారు. .ఈ యొక్క సమావేశంలో డిఎస్పీలు వెంకటరమణ,రఘు చంధర్,రాములు,వెంకట రమణ మరియు డిసిఆర్బి, ఎస్బి ఐటీ కోర్ , సిసిఎస్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్అలీఖాన్,రఫీక్ ఖాన్, శ్రీనివాస్ రిజర్వ్ ఇనస్పెక్టర్ వేణు మరియు సి.ఐ లు,సుధాకర్ , కరుణాకర్ ,రామ్ నరసింహారెడ్డి,సురేష్ ,మరియు ఎస్.ఐ లు, డి సి ఆర్ బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఆర్థిక ఇబ్బందులతో ఉరి వేసుకొని వ్యక్తి మృతి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వేములవాడ పట్టణంలోని ముదిరాజ్ కాలనీకి చెందిన పట్టణ కారు అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బోడిగే శేఖర్ (60) బుధవారం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం ఉదయం ఆర్థిక ఇబ్బందుల తోనే తిప్పాపూర్ లోని పిల్లిగుండ్ల మైసమ్మ ఆలయ సమీపంలో ఓ చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతుడికి సంతానం లేదు. భార్యతో కలసి వేములవాడలోనే ఉంటున్నాడు. చేస్తున్న వ్యాపారంలో నష్టం రావడంతో జీవితంపై విరక్తి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.సంఘటన స్థలాన్ని పట్టణ పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## చదువుకోవటం ఇష్టం లేక విద్యార్థి ఆత్మహత్య

◆చికిత్స పొందుతూ మృతి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



చదువుకోవటం ఇష్టం లేక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన గొల్లపల్లి మండలంలోని గోవిందుపల్లిలో చోటు చేసుకుంది.తల్లిదండ్రులు వ్యవసాయ పనులు చేసుకుంటూ కుమారుని ఉన్నత చదువులు చదివించాలనే ఉద్దేశంతో కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఇంటర్ కాలేజీలో చేర్పించారు. కుమారుడు పై చదువులు చదివి తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చుతాడు అనుకుంటే వారి ఆశలు అడియాశలు అయిపోయాయి. ఈ విషాదకర ఘటన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోని గోవిందుపల్లి లో చోటుచేసుకుంది.ఎస్ ఐ ఎం కృష్ణసాగర్ రెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం.గోవిందుపల్లికి చెందిన బోనగిరి రాజయ్య కుమారుడు బోనగిరి సూర్య (17) కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్ తీసుకున్నారు. సూర్యకు అక్కడ చదువుకోవడం ఇష్టం లేక ఇంటికి తిరిగి వచ్చేసాడు దాంతో అతని తల్లితండ్రులు మందలించేసరికి మనస్థాపం చెంది గత శుక్రవారం ఇంటిలో ఎవరు లేని సమయంలో క్రిమిసంహారక మందు తాగాడు గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ప్రతిమ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుదవారం ఉదయం మృతి చెందాడు. గోవిందుపల్లి లో బుధవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. మృతదేహాన్ని చూసిన గ్రామస్తులు,మిత్రులు,బంధువుల రోదనలు మిన్నంటాయి.మృతుడి తండ్రి రాజయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## భార్యను హత్య చేసిన కేసులో భర్తకు జీవిత ఖైదు

◆ కీలక తీర్పును వెలువరించన ఒకటవ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి నారాయణ

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని యెకిన్ పూర్ కి చెందిన ఎర్ర చంద్రయ్య అతని భార్య గంగరాజు కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుండేవారు. మద్యానికి బానిసైన చంద్రయ్య రోజు మద్యం సేవించి భార్య గంగరాజు, అతని కొడుకును వేధించేవాడు. 2022 సంవత్సరం అక్టోబర్ 29న ఇంట్లో ఎవరు లేని సమయంలో చంద్రయ్య మద్యం మత్తులో ఇంటి వద్ద ఉన్న గంగరాజు తో ఘర్షణ పడి ఆమెని చంపివేసి ఆమె ఒంటి పై ఉన్న బంగారాన్ని తీసుకొని ఆమెను ఒక మూటలో కట్టి యెకిన్ పూర్ గ్రామ శివారులో గల ఎస్సారెస్పీ కెనాల్ లో పడి వేశారు. మృతురాలు కొడుకు సుధీర్ ఫిర్యాదు మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు హత్య చేసిన నిందితుడుడైన చంద్రయ్యను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా సాక్ష్యలను విచారించిన న్యాయమూర్తి అదనపు సెషన్స్ జడ్జి సుగాలి నారాయణ నిందితుడు ఎర్ర చంద్రయ్య పై నేరం రుజువు కావడంతో అతనికి జీవిత ఖైదుతో పాటు, రూ.2000 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని, పోలిసులు, ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అడిషనల్ పీ.పీ మల్లేశం, అప్పటి ఇన్వెస్టిగేషన్ ఇన్స్పెక్టర్ లు రాజశేకర్ రాజు, ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ గణేష్, కానిస్టేబుల్స్ రాజు, కిరణ్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# జెన్‌కో పవర్ స్టేషన్‌లో ఉద్యోగి ఉరివేసుకొని ఆత్మహత్య

## కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులే కారణం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంటలోని జెన్‌కో పవర్ స్టేషన్‌లో పని చేస్తున్న రాజు (48) అనే ఉద్యోగి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకు న్నాడు. బుధవారం ఉదయం విధులకు హాజరై పవర్ స్టేషన్ క్యాంపస్‌లోని తన గదిలో ఉరివేసుకున్నాడు. దీన్ని గమనించిన తోటి ఉద్యో గులు షాక్‌కు గురయ్యారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులతో రాజు బాధ పడుతూ ఆత్మహత్య చేసుకొని ఉంటాడని ప్రాథమిక విచారణలో తెలిసింది. కుటుంబ సభ్యులు రోధనలు మిన్నంటాయి. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అయితే రాజు ఆత్మహత్యకు గల పూర్తి కారణాలపై లోతైన విచారణ జరుపుతున్నారు. పవర్ స్టేషన్ సిబ్బంది, ఇతర ఉద్యోగులను కూడా పోలీసులు ప్రశ్నిస్తున్నారు.

# అగ్రికల్చర్ డిప్లమాలో మర్రిగడ్డ వాసి ప్రతిభ

చందుర్తి జులై 30 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన ఇందూరి హరిబాబు అగ్రికల్చర్ డిప్లమాలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో మూడవ స్థానంలో ఉత్తీర్ణత సాధించి ప్రతిభ కనబరిచారు, హరిబాబు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా చేతుల మీదుగా బుధవారం ప్రశంస పత్రం అందుకున్నారు, ఈ సందర్భంగా హరిబాబును మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇందూరి మధు మండల కాంగ్రెస్ నాయకులు నేతి కుంట జలపతి,సంతపురి బాలు, దూది శ్రీనివాసరెడ్డి, సంకోజి హరీష్, దారం బాల్ రెడ్డి, ప్రవీణ్, యశ్వంత్ తదితరులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# కోరుట్ల వార్త

# త్వరలోనే కళికోట సూరమ్మ చెరువు కుడి ఎడమ కాల్వల పనులు ప్రారంభం

**ఇప్పటికే మత్తడి నిర్మాణం పూర్తి**
**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**
**కళికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పై సమీక్ష సమావేశం**
**పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,**
**జిల్లా కలెక్టర్ సత్యా ప్రసాద్, ఇంజనీరింగ్ అధికారులు**



**మేడిపల్లి భీమారం ప్రభాతవార్త :** త్వరలోనే కళికోట సూరమ్మ చెరువు కుడి ఎడమ కాల్వల పనులు ప్రారంభం కానున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం భీమారం మండల కేంద్రంలో భీమారం మేడిపల్లి కథలాపూర్ మూడు మండల ప్రజల జల ప్రదాయని కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పై జిల్లా కలెక్టర్ సత్యా ప్రసాద్, ఇంజనీరింగ్ అధికారులు కాంట్రాక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక రివ్యూ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనులను ముమ్మరంగా కొనసాగించ వలసిందిగా కాంట్రాక్టర్ కు సూచించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మిగిలిపోయిన 3 ఎకరాల భూ సేకరణ నష్ట పరిహారాన్ని జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వారికి ఇవ్వడం జరిగింది అన్నారు . స్టేజి 2 ఫేస్ 1 శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా 2005లో 1731 కోట్లతో దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి నిధులు మంజూరు చేయడం జరిగింద న్నారు. రైతులు ఎన్నో సంవత్స రాలుగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతుందని తెలిపారు...ఆనాడే నిధులు మంజూరు అయిన పనులు పూర్తి చేయలేదన్నారు.. 2018 ఎన్నికల్లో 200 కోట్లతో ఆనాడు అప్పటి మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఫౌండేషన్ ఏసి ఈ దసర కే నీళ్లు ఇస్తామని చెప్పి అలాంటి దసరాలో ఎన్ని పో ం ఎు నా క ా నీ ప్రా జె క్ట్ నిర్మాణంలో ముందడుగు లేదని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ తరపున అనేక ఆందోళనలు చేశామని గుర్తు చేశారు.. గత పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభం చేయకుండా నిరక్ష ్యం చేశారన్నారు. మేము 37 సార్లు ప్రాజెక్ట్ నిర్మన్ పూర్తి చేయాలని అనేక చేశామని, ప్రాజెక్టు సందర్శనలో భాగంగా అప్పటి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇతర ప్రముఖులు ప్రాజెక్టును సందర్శించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే శరవేగంగా పూర్తి చేస్తామని మాట ఇచ్చారని, నేడు ఎమ్మెల్యేగా తను పార్టీ ప్రభుత్వం అధికారంలో రావడంతో పనులు కొనసాగు తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టు పనుల సకాలంలో పూర్తి చేయాలని అధికార్లకు సూచించి రాష్ట్రంలోని మొదటి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసే వాటిలో చేర్చి 350 కొట్లు రాష్ట్ర బడ్జెట్లో కేటాయించడం జరిగిందన్నారు. 2018 లో బిఆర్ఎస్ వారు కనీసం భూ సేకరణ కోసం కూడా డబ్బులు లేకుండా ఎన్నికల్లో ఓట్ల కోసమే శంకుస్థాపన చేశారు. ప్రజా ప్రభుత్వ అధికారంలోకి రాగానే కుడి, ఎడమ కాలువల నిర్మాణానికి 500 ఎకరాల భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. మొదటి దఫా భూసేకరణ కు 10 కోట్ల నిధులు మంజూరై జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ అయ్యాయని తెలిపారు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవతో త్వరలోనే కుడి ఎడమ కాలువల నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.. గత ప్రభుత్వ హయాంలో 75 కోట్ల కాంట్రాక్టర్కు బకాయి పెడితే ప్రజా ప్రభుత్వం వచ్చాక వాటిని చెల్లించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధి చేస్తానని చెప్పి మోసం చేసిందన్నారు.. రానున్న రోజుల్లో వేములవాడ నియోజవర్గన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, సివిల్ సప్లై అధికారి జితేందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, ఎమ్మార్వోలు, మునిందర్ రవికిరణ్ నాయబ్ తహసీల్దర్ పి.ఆనంద్ ఎంపిడిఓ నీరజ, ఆర్ఐ ప్రవీణ్, రమేష్ లు కాంగ్రెస్ ఉమ్మడి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డీ, సింగిరెడ్డి నరేష్ రెడ్డీ, మార్కెట్ కమిటీ చైర్మన్ మ్యాదం వినోద్, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మాజి జడ్పీటీసీ కుందారపు జలెందర్, మాజీ ఎంపీపీ ఇజ్రయిల్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లునాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆగస్టు 6న జగిత్యాలకు రానున్న మంద కృష్ణ మాదిగ

**వృద్ధుల, వికలాంగు ల మహా గర్జన సన్నాహక సదస్సు విజయవంతం చేయండి**



**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలం లోని జోగిని పెల్లి గ్రామంలో బుధవారం బి.జె.పి. నాయకులు మాజీ ఉపసర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, ఎమ్మార్పీఎస్ సిద్ది సురేష్, దూలూరు నరసింహులు, ఆధ్వర్యం లో సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీ ఎస్, ఎంఎస్పీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఆగస్టు 6న ఆసరా పెన్షన్ల పెంపు కొరకు కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గ స్థాయి వృద్ధుల, వికలాంగుల "మహా గర్జన" "సన్నాహక సదస్సు" కు ముఖ్య అతిథిగా "పద్మ శ్రీ" మంద కృష్ణ మాదిగ వస్తున్న సందర్భంగా వృద్ధులు వితంతుల వికలాంగులు హాజరు కావాలని కోరారు. ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000/, ఇతర ఆసరా పెన్షన్లు 4000/, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000/ ,లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించాలి ఎ.ఐ.సి.సి. ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగు లకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలన్నారు. ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో మరియు సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4, శాతం ఉద్యోగాల భర్తి చేయాలని, వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10, లోపు సవరించాలన్నారు. ఎస్.ఆర్.డి జి.ఓ. ను తక్షణమే ఇవ్వాలని, డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4, శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను భర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏలేటి నారాయణ, బద్దం ప్రతాపరెడ్డి, బద్దం పోతున్న, మడిగే రాజు, పద్దం రాజిరెడ్డి, కేలేటి గంగవ్వ, పప్పు అమ్మాయి, కొత్త గంగరాజు, మడిగే చిన్న రాజు, పప్పుల సుశీల, మడిగే అనుష, మడిగే సరిత, మడిగే వారిత, బుచ్చమ్మ, కొంద్ర గంగు బంగారు ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భాషా సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి

**భీమారం, ప్రభాతవార్త :** విద్యార్థులలో కనీస భాషా సామర్థ్యాల పెంపునకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని ఆ దిశగా భాషోపాధ్యాయులు కృషి చేయాలని భీమారం మండల విద్యాధికారి వై.మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల భీమారం, రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల పాఠశాల సము దాయం తెలుగు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తెలుగును సరిగా చదవలేక పోతున్నారని, రాయలేకపోతున్నారని అన్నారు. ప్రధానోపాధ్యాయులు జి.వెంకటరమణ, సీనియర్ ఉపాధ్యాయులు జవ్వాజి అశోక్ గారు మాట్లా డుతూ విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు తక్కువగా ఉన్నాయని భాషాభి వృద్ధికి తగువ్యూహాలు రూపొందించు కోవాలని సూచించారు. సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు మోతుకుల నారాయణ గౌడ్ చెరుకు మహేశ్వర శర్మ లు మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం లో ఇది మొదటి సమావేశమని సమావేశం ఎజెండా వివరించారు. ఐయఫ్ పి ప్యానెల్ వినియోగించి పిల్లల్లో భాషాభివృద్ధికి పెంచాలని కోరారు .తెలుగు ధారాళంగా చదవడం అర్థం చేసుకుని ప్రతిస్పందించడం అవగాహన ప్రతిస్పందన వంటి సామర్థ్యాలు వారిలో ప్రశ్నించే తత్వం పెంచడానికి భాషోపాధ్యాయులమైన మనమందరం విశేషం గా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ రాపర్తి సతీష్, బర్ల నారాయణ ,రాయికల్, మేడిపల్లి, భీమారం మండలాల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు చెరుకు సంధ్యారాణి, సంద రాజేందర్, నరేందర్ సముద్రాల లక్షి ్మ , చెరుకు మహేశ్వర శర్మ సిద్దె గంగారాజం గాజుల శ్రీనివాస్ సి.హెచ్ శైలజ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వంటశాల నిర్మాణానికి భూమిపూజ

**కోరుట్ల (కథలాపూర్), ప్రభాతవార్త :**



కథలాపూర్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో బుధవారం నూతన వంటశాల నిర్మాణానికి భూమిపూజ చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో వంటశాలకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.10 లక్షలు విడుదల చేశారు. నిధుల మంజూరీకి కృషి చేసిన మంత్రి సంజయ్, నియోజకవర్గ ఇంచార్జ్ చెన్నమనేని వికాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనిత, మల్యాల మారుతి, గాంధారి శ్రీనివాస్, గడ్డం జీవన్ రెడ్డి, కల్లెడ ప్రసాద్, కాసోజి ప్రతాప్, రత్నాకర్, ప్రమోద్, సంతారం పాల్గొన్నారు.

## మహిళ హక్కులు, రక్షణపై అవగాహన

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత బృందం వారు, నిర్వహిస్తున్న భేటీ బచావో



బేటి పడావో కార్యక్రమం అంకురం పేరా బుధవారం కోరుట్ల మండలం ఎకిన్ పూర్ జిల్లా పరిషత్ పాఠశాల లో ఉన్న విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సాధికారత కేంద్రం బృందం సభ్యులు మాట్లాడుతూ లింగ సమానత్వం, లింగ వివక్షత, మగ పిల్లలకి లింగ సమానత్వం యొక్క ప్రాముఖ్యత, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల (నివారణ, నిషేధం మరియు పరిష్కార) చట్టం 2013 , మానసిక ఆరోగ్యం గురించి, చదువులలో అధిక ఒత్తిడిని ఎలా జయించాలి అనేదానిపై అవగాహన కల్పించారు. ప్రతి బాలికను చదివించాలని విద్య తోనే మహిళా సాధికారత సాధ్యమని, ఆడపిల్లలకి ఉన్నత విద్యా చదివించడం వల్ల కలిగే ప్రయోజనాలు గురించి వివరించారు. ఆడపిల్లల పై వివక్షత, ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యత , విద్య హక్కులు చట్టాలపై వివ రించారు. సఖి మహిళ హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, సైబర్ క్రైమ్‌హెల్ప్ లైన్ 1930 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు వెంకటేశ్వర రావు, పాఠశాల సిబ్బంది జిల్లా మహిళా సాధి కారత కేంద్ర బృందం , జెండర్ స్పెషలిస్ట్ స్వప్న, గౌతమి, చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ రాజేశం, తేజస్ ఫౌండేషన్ రాధ, విద్యార్థులు, పాల్గొన్నారు

## అందరికీ నాణ్యమైన విద్యుత్ అందించేందుకు 11కేవి నూతన బ్రేకర్లు ప్రారంభం

**మేడిపల్లిభీమారం, ప్రభాతవార్త :** రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు11కేవి నూతన బ్రేకర్లు ప్రారంభించినట్లు జగిత్యాల జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం తెలిపారు. బుధవారం జిల్లాలోని మన్నెగూడెం సెక్షన్ పరిధిలో వెంకట్రావుపేట, ఒడ్యాడ్ సబ్ స్టేషన్లలో రూ.15 లక్షల విలువైన రెండు నూతన అదనపు 11కేవీ బ్రేకర్లను ఎస్ఈ ప్రారంభించారు. నిరంతర విద్యుత్ సరఫరా, అభివృద్ధి పనులలో భాగంగా గత కొంత కాలంగా ఒకే బ్రేకర్ పై రెండు 11కేవి ఫీడర్లు ఉండడం వల్ల విద్యుత్ అంతరాయం ఎక్కువ ఉండేదని, ప్రస్తుతం ఆ సమస్యని ఒక ఫీడర్ కి ఒక బ్రేకర్ ప్రతిపాదించి రెండు నూతన బ్రేకర్లు ఛార్జ్ చేసి విద్యుత్ అంతరాయం సమస్యను పరిష్కరించి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేసిన అధికారులకు రెండు గ్రామాల వినియోగదారులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం రెండు సబ్ స్టేషన్లలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా పలు పండ్లు, పూల మొక్కలు నాటి భీమారంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో డిఈ లు గంగారాం , మధుసూదన్ , గోపి కృష్ణ , ఏడిఈ లు రఘుపతి , రాజు , ఏఈ అశోక్ , సబ్ ఇంజనీర్ ఎక్కల్ దేవి హరిప్రసాద్, గుత్తెదారు మనోజ్, మన్నెగూడెం విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనలో జిల్లా పోలీసుల పనితీరు అద్భుతం

◆ జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, నిల్వ, వినియోగంపై నిరంతరంగా నిఘా

◆ నార్కోటిక్ బ్యూరో డీజీపీ సందీప్ శాండిల్య

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా పోలీసుల కృషికి గుర్తింపుగా తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డీజీపీ సందీప్ శాండిల్య నగదు రివార్డు ప్రకటించి జిల్లా పోలీసులను అభినందించారుగంజాయి వంటి మాదకద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీస్ చేపట్టిన చర్యలు, గంజాయి రవాణాదారులపై నిర్వహించిన ఆకస్మిక దాడులు, వారి అరెస్టులు మాదకద్రవ్యాల స్వాధీనం లో కఠిన చర్యలు తీసుకున్న జిల్లా పోలీసుల పనితీరును తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డీజీపీ సందీప్ శాండిల్య ప్రత్యేకంగా అభినందించి నగదు రివార్డు ప్రకటించిన సందర్భంగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆయా పోలీస్ స్టేషన్ అధికారులకు మరియు సిబ్బందికి అట్టి నగదు రివార్డును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



మాట్లాడుతూ.. గంజాయి నిర్మూలనలో కీలక పాత్ర పోషించి వాటి రవాణాను మరియు నిల్వ మరియు వినియోగంపై నిరంతరంగా నిఘా పెట్టి, కఠిన చర్యలు తీసుకున్న అధికారులకు మరియు సిబ్బంది ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ఇంకా కఠినంగా వ్యవహరిస్తూ రానున్న రోజుల్లో గంజాయిని పూర్తి పూర్తిస్థాయిలో నిర్మూలిస్తూ గాంజా రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్క పోలీస్ అధికారి సిబ్బంది కృషి కృషి చేయాలని కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరాలి

## మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత

సారంగాపూర్ ప్రభాత వార్త :

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరాలని మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత పేర్కొన్నారు బుధవారం మండలం లో ని ఉమ్మడి రేచపెల్లి గ్రామ ఎంపీటీసీ పరిధి నాయకుల, కార్యకర్తలతో మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ లో కేసీఆర్ పేరు చెపితే నే ఓట్ల వేసే పరిస్థితి ఉంది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలందరినీ మోసం చేసిందని వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వనికి ప్రజలు బుద్ధి చెపుతారనీ, ప్రభుత్వ వైఫల్యాలు ప్రతి గడపకు తీసుకువెళ్లి బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెలు రాజు మాజీ సీనియర్ నాయకులు సాగి సత్యం రావు మాజీ ఎంపీటీసీ జగన్



మాజీ సర్పంచ్ బుచ్చి మలయ్య శ్రీను మల్లేష్ మాజీ నాయకులు సంబరి గంగాధర్ ఎండబెట్ల ప్రసాద్ మదన్ రమేష్ మహేష్ రమేష్ రాజన్న జలంధర్ రాజమల్లు రమేశ్ ప్రభాకర్ రెడ్డి రాజు సుమంత్ మనోజ్ సతీష్ రాజమల్లు మనోజ్ హరీష్ మల్లేష్ గంగన్న యాకుబ్ సుదర్శి మలయ్య బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఎస్సీ స్కాలర్షిప్ నిధుల విడుదల చేయాలని వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం తరపున ఎస్సీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదల కోసం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ కుమార్ ని కలసి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాజమాన్య సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ2024-25 విద్యా సంవత్సరం నుంచి ఎస్సీ విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ మొత్తాలను ప్రభుత్వం నేరుగా విద్యార్థుల ఖాతాలోకి జమ చేస్తుందని, ఈ మొత్తాలలో 60శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం ఇస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 40 శాతం నిధులను మంజూరు చేస్తే విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలు పూర్తి అయిపోతాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయి పై చదువులకు వెళ్లలేక పోతున్నారని కావున ప్రభుత్వం దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి నిధులు విడుదల చేయించాలని సంక్షేమ శాఖ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిగ్రీ కళాశాలల యాజమాన్య సంఘం ప్రతినిధులు జగిత్యాల నుండి శ్రీపాద నరేష్, ముసిపట్ల రాజేందర్, కొక్కుల రాజేందర్, కోరుట్ల నుండి పోతని ప్రవీణ్ కుమార్, మెట్టుపల్లి నుండి ప్రకాష్, ధర్మపురి నుండి మూర్తి లు పాల్గొన్నారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



అందరి జీవితాల్లో అత్యంత విలువైన బంధాల్లో ముఖ్యమైనది స్నేహ బంధం అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు. బుధవారం టాస్కా జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహితులు ఒకరినొకరు పట్టు శాలువాలతో, కానుకలతో సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి 30 జులై 2011 ను అంతర్జాతీయ స్నేహితుల దినోత్స వంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత రెడ్డి, ఎం. డి. యాకూబ్, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, సింగం గంగాధర్, కొక్కు నారాయణ, దేవేందర్ రావు, పబ్బా శివా నందం, రాజ్ మోహన్, వొజ్జల బుచ్చిరెడ్డి, బి. రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల ప్రభాత వార్త:

దేశంలో మారుతున్నా రాజ్యాంగ విలువలు వాటిపై జరుగుతున్నా దాడి రాజ్యాంగం పరిరక్షణ ఏ విధంగా దేశ ప్రజలకు న్యాయం జరగాలి అనే దాని గురించి ఆగస్టు 2 న జరిగే న్యాయవాదుల సదస్సు కు లీగల్ సెల్ ఆధ్వర్యంలో స్టేట్ లీగల్ సెల్ చైర్మన్ ఆదేశాల అనుసరం జగిత్యాల ల లో నిజామాబాదు లీగల్ సెల్ కోఆర్డినేటర్ గుంటి జగదీశ్వర్ టీపీసీసీ స్టేట్ కన్వీనర్ సుబ్రహ్మణ్యం జిల్లా చైర్మన్ మొహమ్మద్ సలీం లీగల్ సెల్ న్యాయవాదులు పోస్టర్ ఆవిష్కరణ చేసారు ఈ కార్యక్రమం లో లీగల్ సెల్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్షిప్‌లు విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి లకు వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





తెలంగాణ రాష్ట్రం లో మైనారిటీ మరియు వెనుకబడిన తరగతుల విద్యార్థు లకు స్కాలర్‌షిప్‌లు , ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల ఆల స్యం అవుతుండటం తో విద్యార్థుల భవిష్య త్తుపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ నేప థ్యంలో, స్టూ డెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (ఎస్ ఐ ఓ) జగిత్యాల శాఖ ప్రతినిధి బృం దం ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లింది. ఈ ప్రతినిధి బృందానికి ఎస్ఐఓ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బ్రదర్ హమ్మాద్ ఉద్దీన్ నేతృత్వం వహించగా, అబ్దుల్లా మునీర్ (అధ్యక్షుడు, ఎస్ ఐ ఓ జగిత్యాల) మరియు ఖతీబ్ ఉల్ హక్ (కార్యదర్శి, ఎస్పి జగిత్యాల) పాల్గొన్నారు. వారు జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ను కలిసారు మరియు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. అందులో స్కాలర్‌షిప్‌ల విడుదలలో ఉన్న ఆలస్యంపై తక్షణ చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తరువాత, ప్రతినిధి బృందం టి. జీవన్ రెడ్డి (మాజీ మంత్రి, యునైటెడ్ ఆంధ్రప్రదేశ్) ను కూడా కలిసింది. స్కాలర్‌షిప్ జాప్యం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, చదువుకు మధ్యలో ఆటంకాలు వంటి సమస్యలను వివరించారు. ఆయనకు కూడా ఒక వినతిపత్రాన్ని అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని, కేటాయించిన బడ్జెట్‌ను సమర్థవంతంగా వినియోగించాలనీ, సంబంధిత అధికారులను బాధ్యతగా ఉంచాలనీ ఎస్ ఐ ఓడిమాండ్ చేసింది. ఎస్ ఐ ఓజగిత్యాల విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తూ ఉంటుంది.

## మండల ఐకెపి కార్యాలయంలో సమాఖ్యల సమావేశం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండల ఐకెపి కార్యాలయం లో రూరల్ అర్బన్ మండలాలకు చెందిన అన్నపూర్ణ అక్షర మండల సమాఖ్య ల సమావేశం బుధవారం రోజున నిర్వహించడం జరిగింది సెర్ప్ ద్వారా మహిళా సంఘాలకు అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలు బ్యాంక్ లింకేజి స్త్రీనిధి రుణాలు ఆయా యూనిట్ల ఏర్పాటు పాడి గేదెలు కోళ్ల ఫారల ఏర్పాటు పెరటి కోళ్లు నాటు కోళ్ల పెంపకం చేపల పెంపకం అవుట్లేట్ యూనిట్ల ఏర్పాటు ఎలక్ట్రానిక్ ద్విచక్ర వాహనాలు ఆయా కేటగిరి వారీగా మహిళలకు రుణాల రూపంలో ఇవ్వడం జరుగుతుందని ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు గత 15 రోజుల పాటు గ్రామ మండల స్థాయి నియోజకవర్గ స్థాయి లో జరిగిన కార్యక్రమాలను కమ్యూనిటీ కో ఆర్డినేటర్స్ వి. ఓ. ఏ లు మండల గ్రామ సమాఖ్య లు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగిందని వారందరికీ సమాఖ్య తరపున అభినందనలు తెలియజేశారు అలాగే సెర్ప్ నిబంధనల ప్రకారం సెర్ప్ సిబ్బంది కీ బదిలీలు జరుగుతున్నాయని కొత్తగా వచ్చే వారికి ఎప్పటిలాగే సహక్నార అందించి మండలాన్ని అన్ని రంగాలాలో ముందుంచాలి అని ఈ సందర్భంగా తెలియ జేయడం జరిగింది ఈ సమావేశం లో మండల ఎపియం వోదెల. గంగాధర్ జిల్లా ఫామ్ ఎపియం యం. డి. హుస్సేన్ సి. సి. లు పి. గంగారాం పి. విద్యాసాగర్ బి. రవీందర్, బి. మరియా జీ. శ్రీనివాస్ రూరల్ సమాఖ్య అధ్యక్షురాలు మారు. సత్తవ్వ అర్బన్ సమాఖ్య అధ్యక్షురాలు దేశవేని. గంగభవాని సభ్యులు శ్రీలత కవిత సుమలత ఆయా గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు సమాఖ్య సిబ్బంది సి. హెచ్. పద్మ, కే. సురేందర్, డి. అశోక్ తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

**- జిల్లా సైబర్ సెల్ టీం జిల్లా సైబర్ సెల్ ఆధ్వర్యంలో**

**హనుమాజీపేట ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమం**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా సైబర్ సెల్ వారి ఆధ్వర్యంలో వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట ప్రభుత్వ పాఠశాల లో సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమం లో విద్యార్థులకు పలు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు. ముఖ్యం గా ఓ టీ పి ఫ్రాడ్, ఏ పి కే ఫైల్ ఫ్రాడ్ అదేవిదంగా సైబర్ దాడుల నుండి తల్లిదండ్రులు తమను తాము ఎలా రక్షి ంచుకోవాలి,సైబర్ మోసగాళ్ల నుండి విద్యార్థులు ఎలా సురక్షి తంగా ఉండాలో అవగాహన కల్పించారు ,సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను సరిగ్గా నిర్వహించడం, సురక్షి తంగా ఉపయోగించడం, విద్యార్థులు,సాధారణ ప్రజలపై సైబర్ నేరాల ప్రభావం, ఏపికే ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయడం మరియు ఇన్‌స్టాల్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలు,సైబర్ మోసానికి గురి అయితె డయల్ 1930 కి వెంటనే నేరం గురించి తెలియజేసి ఫిర్యాదు నమోదు చేయటం వంటి విషయాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా సైబర్ సెల్ బాధ్యులు రాజు, శ్రీకాంత్, వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ రాజశేఖర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ సమాజ నిర్మాణంలో జన విజ్ఞాన వేదిక పాత్ర ఎంతో ఉంది

**-జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎస్ సంపత్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త




జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోనీ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎస్. సంపత్ కుమార్ మాట్లాడుతూ... జన విజ్ఞాన వేదిక ఒక సైన్స్ ప్రచార సంస్థ అని సమాజంలో శాస్త్రీయ ఆలోచన, హేతువాద దృక్పథం పెంపొందించడానికి కృషి చేస్తుందనీ అన్నారు. శాస్త్ర విజ్ఞానం ద్వారా అంధవిశ్వాసాలను పారద్రోలడానికి జనవిజ్ఞాన వేదిక కృషి చేస్తున్నదని, ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని అలవరస్తుందన్నారు. అనంతరం జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు సంపతి రమేష్ మాట్లాడుతూ... జన విజ్ఞాన వేదిక ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్ అనే నినాదంతో గత 38 సంవత్సరాల నుంచి పని చేస్తుందనీ శాస్త్రీయ విజ్ఞాన ఫలాలు సామాన్య ప్రజలకు అందించడానికి కృషి చేయడం జరుగుతుందనీ,బాల్య దశ నుంచే సైన్స్ పట్ల ఆసక్తినీ కలిగించడానికి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తుందన్నారు. జన విజ్ఞాన వేదికలో అందరూ భాగస్వామ్యం అయి విజ్ఞాన సమాజం నిర్మించాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యారం లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు మధు, పాండురంగం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆత్మవిశ్వాసానికి ఒక ప్రేరణ

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

ప్రభాతవార్త కొనరావుపేట:



ఇందిరా మహిళా శక్తి పథకం మహిళల ఆత్మవిశ్వాసానికి ఒక ప్రేరణ అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మహిళలకు అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా బుధవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా విజయ భారతీ గ్రామైక్య వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల విత్తనాల దుకాణాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో ముందుకు పోతున్నారని తెలిపారు.. అందులో భాగంగా రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తద్వారా మహిళలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసి వారినివ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారనిఅనాడు ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మేలు జరిగితే మళ్లీ రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లిలకు పేద్దపీఠ వేయడం జరుగుతుందని తెలిపారు..గతంలో వైఎస్ పావలా వడ్డీకే రుణాలు మంజూరు చేశారని, ఐకేపీ కేంద్రాలను ప్రారంభం చేసి మహిళలకు ఆర్థిక స్వావలంబన దిశగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు.. ప్రజా ప్రభుత్వంలో మహిళలకు 20వేల పైచిలుక కోట్లను కేటాయించడం జరిగిందని తెలిపారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు.. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని 2024-25 ఆర్థికసంవత్సరానికి బ్యాంకు లింకేజీ ద్వారా 84 కోట్లు, 2025-26 సంవత్సరానికి 58 కోట్లు బ్యాంకు లింకేజీ అందజేయడం జరిగిందని 4350 సంఘాలకు 5 కోట్ల 72 లక్షల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు..ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కాంగ్రెస్ సర్కార్ 2023 డిసెంబర్ 9న మహాలక్ష్మి పేరిట మహిళల కోసం ప్రారంభించిన ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం పథకం కింద గత 18 నెలల్లో రికార్డు స్థాయిలో 200 కోట్ల మంది ప్రయాణించారని తద్వారా 6680 మేర కోట్లుమహిళలుకు అదా అయ్యిందని అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ క చ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ ప్రభాకర్ తాసిల్దార్ వరలక్షి ్మ ఎంపీడీవో శంకర్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఫిరోజ్ పాషా మార్కెట్ డైరెక్టర్లు భాశెట్టి నాగరాజు అజీమ్ పాషా వాలియా నాయక్ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల ఆశయాలను కొనసాగించాలి

ప్రభాతవార్త కొనరావుపేట:

స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను కొనసాగించాలని లంబడి ఐక్యవేదిక లైవ్ రాష్ట్ర నాయకులు బానోత్ నరేష్ నాయక్ అన్నారు బుధవారం మండలంలోనినిమ్మపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో, స్వతంత్ర సమరయోధులు మహనీయుల, 13 ఛాయాచిత్రాలు పాఠశాలకు బహుకరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వీటితో విద్యార్థులు ప్రేరణ పొందే విధంగా, వారి యొక్క జీవిత చరిత్రలను విద్యార్థులకు వివరించవలసిందిగా ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో లైవ్ రాష్ట్ర మీడియా ఇంచార్జ్ ఇస్లావత్ రాజు నాయక్ ఉపాధ్యాయులు జ్ఞానేందర్ , కృష్ణ ప్రసాద్ మరియురామనాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# వేములవాడ వార్త

## నూతన గోదాంను ప్రారంభించిన ప్రభుత్వ విప్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోదాంను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు వెచ్చించి సంగం అభివృద్ధి కోసం సహకరిస్తామన్నారు. అనంతరం ఏనుగు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సహకార సంఘాలు రైతుల పక్షాన పని చేస్తాయని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకార సంఘాల ద్వారా ప్రత్యేక నిధులు కేటాయించి గోదాములను ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు. సహకార సంఘాల ద్వారానే రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. శాతరాజుపల్లి, వట్టెంల, చెక్కపల్లి వేములవాడ, నూకలమర్రి గ్రామాలలో గోదాములను పూర్తి చేసుకొని రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చామని, త్వరలో అర్బన్ మండలంలోని మారుపాక గ్రామంలో నిర్మాణంలో ఉన్న గోదామును ప్రారంభోత్సవం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, తదితరులు ఉన్నారు.

## సినిమా చూసేందుకు భారీ క్యూ కట్టిన ఫ్యాన్స్

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఇటీవల నటించిన హరిహర వీరమల్లు సినిమాను చూసేందుకు బుధవారం వేములవాడ శివరామకృష్ణ టాకీస్ కు భారీ స్థాయిలో ఫ్యాన్స్ క్యూ కట్టారు. హిందూ సనాతన ధర్మాన్ని కాపాడటంలో భాగంగా వేములవాడ పట్టణ బిజెపి పార్టీ యువ నేత బచ్చు వంశీకృష్ణ ఆర్థిక సహకారంతో.. పట్టణ బిజెపి శ్రేణులు బుధవారం సినిమాను ఉచితంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ హాజరై కేక్ కట్ చేసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్, కట్కమ్ శ్రీనివాస్, గోపు బాలరాజు, బండ మల్లేశం యాదవ్, రేగుల మల్లిఖార్జున్, బిళ్ళ కృష్ణహరి, మెగా ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు మారం ప్రవీణ్ కుమార్, అరుణ్ తేజ చారి, మెగా ఫ్యాన్స్ భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జర్నలిస్టు సంఘ నాయకులను సన్మానించిన ఐఎంఏ వైద్యులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

ఇటీవల నూతనంగా ఎన్నికైన జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యవర్గాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, సంపూర్ణ చారి, కోశాధికారి వేణుగోపాల్, ఉపాధ్యక్షులు హరికృష్ణ, హైదర్, సహ కార్యదర్శులు చంద్రశేఖర్, రాజకుమార్, చింత నరేశ్, కార్యవర్గ సభ్యులను ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ హేమంత్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి లు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ హితమే ధ్యేయంగా పనిచేస్తున్న పాత్రికేయులకు వైద్య పరంగా తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సబ్ సెంటర్ల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సిరిసిల్ల జిల్లాలో మంజూరైన 16 పి.హెచ్.సి సబ్ సెంటర్ల నిర్మాణ పనుల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.సిరిసిల్ల జిల్లాలో మంజూరైన 5 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాలలో 3 పి.హెచ్.సి లు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చామని,మరో పి.హెచ్.సి ప్రారంభానికి సిద్ధంగా ఉందని, గంభీర్ రావు పేట రూఫ్ దశలో ఉందని అధికారులు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాకు మంజూరైన 16 సబ్ సెంటర్ల మంజూరు కాగా 5 సబ్ సెంటర్ల నిర్మాణానికి స్థల సమస్యలు ఉన్నాయని తెలుసుకున్న కలెక్టర్ సంబంధిత మండల తహసిల్దార్ లతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి భూ సమస్యలను పరిష్కరించారు . పి.సెచ్.సి సబ్ సెంటర్ నిర్మాణ పనులు అదేవిధంగా గంభీరావుపేట్ పి హెచ్ సి నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.పి.హెచ్.సి, సబ్ సెంటర్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు అందుబాటులో పెట్టిందని, పనులు ఆలస్యం కాకుండా ప్రత్యేక చొరువతో పని చేయాలని అన్నారు. అగ్రహారం, తిప్పపూర్ బస్టాండ్ ప్రాంతంలో కొత్త సబ్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో ఈ ఈ పి ఆర్ సుదర్శన్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ విజయవంతం చేయాలి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

దేశంలోనే కుల గణన జరిగిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ హనుమంతరావు అన్నారు. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ చిత్రపటానికి 21 బిందెలతో పాలాభిషేకం నిర్వహించారు . ఈ సందర్భంగా సీనియర్ నాయకులు హనుమంతరావు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి నాటి నుండి కుల గణన జరగలేదని రాహుల్ గాంధీ కుల గణన చేయాలని పోరాటం చేస్తున్నారన్నారు. ఆగస్టు 5 6 తేదీలలో చలో ఢిల్లీ జంతర్ మంతర్ నిర్వహిస్తున్న మహాధర్నా లో పెద్ద ఎత్తున బీసీ లందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఓ బి సి 90!! ఉంటే అగ్రవర్ణం 10 శాతమే ఉన్నవారే రాజ్యాధికారం నిర్వహిస్తున్నారన్నారు.. జోడోయాత్రలో భాగంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేసిన పాదయాత్రలో రైతులు నిరుద్యోగులు తోపుడు బండి నిర్వాహకులు వంటి వారిని కలిసి సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానం అనుగుణంగా తెలంగాణలో కుల గణనను సీఎం రేవంత్ రెడ్డి బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాబినెట్లో ఆమోదం తెలిపి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరిగిందన్నారు . ఓ బి సి కన్వీనర్ గా ప్రధాని మోడీని మూడుసార్లు కలవడం జరిగిందన్నారు. ఆర్ఎస్ఎస్ , బిజెపి హిందూ దేశం మార్చాలని చూస్తుందన్నారు. స్వతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ వెంట ఎందరో ముస్లిం నడిచారని ఆనాడే ఈ దేశం సెక్యూలర్ దేశంగా పిలువబడిందన్నారు. బిజెపి అధికార రాష్ట్రాలలో కుల గణన జరపాలని అన్నారు. రాబోయే లోకల్ ఎన్నికలలో అధిక సంఖ్యలో గెలవాలని పిలుపునిచ్చారు. సిరిసిల్ల పట్టణంలోని గ్రంథాలయం ఆవరణలో నిర్మిస్తున్న మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య, ఆకునూరి బాలరాజు, సూర్య దేవరాజు, వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్పర్సన్ స్వరూప, ఆడపు చంద్రకళ, బొప్ప దేవయ్య, కళ్యాణ్, రవి, కల్లూరి చందన తదితరులు నాయకులు పాల్గొన్నారు

# సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారం చేసే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన జేపీసీ నాయకులు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సామాజిక మాధ్యమాలలో జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులపై జరుగుతున్న అసత్య ప్రచారాల పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉద్యోగుల జేఎసి , వివిధ సంఘాల ప్రతినిధులు కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పై సామాజిక మాధ్యమంలో జరుగుతున్న అసత్య ప్రచారాల పై సిరిసిల్ల జిల్లా ఉద్యోగుల జేఏసీ, టీ.ఎన్.జి.ఓ, టి.జి.ఓ , రెవెన్యూ సంఘాల నాయకులు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించి ఖండించారు. కలెక్టర్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల ఉద్యోగుల జేఏసీ చైర్మన్ ప్రవీణ్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పై ఫేస్ బుక్, యూ ట్యూబ్ చానెల్స్ లో అసత్య ప్రచారాలు జరుగుతున్నాయని అన్నారు. 13 నెలలుగా జిల్లా కలెక్టర్ సిరిసిల్లలో పని చేస్తున్నారని, ఇప్పటి వరకు ఏ ఉద్యోగులను కలెక్టర్ ఇబ్బందులకు గురి చేయలేదని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో కలెక్టర్ అనే గౌరవం లేకుండా కలెక్టర్ ఇష్టారాజ్యం, ఉపాధ్యాయుల వేధింపులు పేరిట ఇష్టం వచ్చినట్టు తప్పుడు కథనాలు ప్రచారం చేయడం దారుణమని అన్నారు. అధికారులను , ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఎక్కడా, ఎప్పుడు వేదించ లేదని అన్నారు. . ఆధారాలు లేకుండా తప్పుడు వార్తలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం క్షమించ రాని నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వృత్తి ధర్మం పాటించని అధికారులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండలములో పని చేస్తున్న మండల స్థాయి అధికారులు తమ విధుల నిర్వహణ సరిగా చేపట్టడం లేదని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు అమర్ బుధవారం ఆరోపించారు.రిజిస్ట్రేషన్ల,ధృవీకరణ పత్రాల వరకే పరిమితమైన తహసీల్దార్, ఇందిరమ్మ ఇళ్ల అనుమతి పై కనీస అవగాహన లేని ఎంపిడివో ఎస్సీ ల కోసం ప్రత్యేక చట్టాలు ఉంటాయని తెలుసుకోలేక పోయారన్నారు. ఎస్సీ ల హక్కులను నిర్వీర్యం చేస్తున్న ఇల్లంతకుంట అన్ని ప్రభుత్వ శాఖలు.ఇకనైనా తెలుసుకుని సరైన సేవలు అందించాలని సూచించారు. రాజ్యాంగం ద్వారా మండల అధికారులకు ఎన్నో అధికారాలు ఉన్నప్పటికీ కొన్ని పనులకు మాత్రమే సేవలందిస్తున్నారని అన్నారు. ముఖ్యంగా ఎస్సీ ల సమస్యల పట్ల ప్రత్యేక చట్టాల ద్వారా పరిష్కరించవచ్చున్న అవకాశం ఉన్న, కోర్టుల చుట్టూ,పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరిగే విధంగా ఈ ప్రభుత్వ శాఖల పని తీరు ఉందన్నారు.ఎన్నో ఏళ్లుగా భూ కబ్జా లో ఉన్న ఎస్సీ ల భూముల విషయం లో తహసీల్దార్ పట్టాలు చేయక, ఎంపిడివో ఇళ్లకు అనుమతులు ఇవ్వక పోవడముతో నష్టం చేస్తున్నారని అన్నారు .ఇకనైనా ఎస్సీ ల సమస్యలను ప్రత్యేక చొరవతో పరిష్కరించాలన్నారు. మరియు వారి చట్టాల పై అవగాహన కార్యక్రమాలు ఊరూరా నిర్వహించాలని,లేనిచో బహుజన్ సమాజ్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధం అవుతుందని అన్ని ప్రభుత్వ శాఖలకు అమర్ విన్నవించారు.



# సిరిసిల్ల వార్త



# గ్రామీణ ప్రజలతో వ్యవసాయ కళాశాల విద్యార్థుల మమేకం

గంభీరావుపేట,ప్రభాతవార్త



:గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారము జగిత్యాల వ్యవసాయ కళాశాల రావేప్ విద్యార్థులు గ్రామీణ ప్రజలతో మమేకం కార్యక్రమం నిర్వహించారు. రైతులకు వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామంలో ఉన్న వివిధ అంశాలు, పరిస్థితులపై చిత్రపటం రూపంలో వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి సలావుద్దీన్, విద్యార్థులు ఆదిత్య, కే.ఆదిత్య, అబిక్షి త్, సిద్దార్థ్, మహేష్, మనోజ్ లతోపాటు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీతులకు ఆత్మీయ సన్మానం

గంభీరావుపేట, ప్రభాతవార్త



:గంభీరావుపేట మండలానికి చెందిన తెలుగు వెలుగు మహానంది అవార్డు గ్రహీతలు మల్లేశం యాదవ్, సంతోష్ చారీలకు బుధవారము ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతలకు శాలువాతో ఘనంగా సన్మానించారు. పత్రిక వృత్తిలో కొనసాగుతూ మరోవైపు అధునాతన వ్యవసాయ రంగంలో రాణిస్తున్న మల్లేశం యాదవ్, వడ్రంగి కళ నైపుణ్యంలో రాణించిన సంతోష్ చారి లకు తెలుగు వెలుగు మహానంది అవార్డులు లభించాయి. తోటి పాత్రికేయ మిత్రులు అవార్డులు పొందడాన్ని హర్షిస్తూ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సన్మాన కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు. సన్మానించినందుకు గాను అవార్డు గ్రహీతలు మండల పాత్రికేయ బృందానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా తూముకుంట మోహన్ రెడ్డి బుధవారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా కొయ్యడ రాజయ్య, కోశాధికారిగా సార మల్లేశం,అసోసియేట్ అధ్యక్షునిగా తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షునిగా సామ జలపతి రెడ్డి, మహిళా ఉపాధ్యక్షురాలుగా సాదుల అరుణ,జాయింట్ సెక్రటరీగా పండుగ వెంకటి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా యామ మైసయ్య, పబ్లిసిటీ సెక్రటరీగా షాబుద్దీన్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మోహన్ రెడ్డి,బాల నాగయ్యలను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు ఎన్నుకున్నారు.ఈ మేరకు బుధవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో జిల్లా పెన్షనర్ల సంఘం ఎన్నికల బాధ్యులు ఎన్నికలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా పెన్షనర్ల సంఘం సభ్యులు టీవీ లక్ష్మణరావు ఎన్నికల అధికారిగా, పరిశీలకులుగా వి రాజిరెడ్డి, జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు ఎం బలరాం, ప్రధాన కార్యదర్శి సిహెచ్ సుధాకర్, మండల పెన్షనర్ల సంఘం మాజీ అధ్యక్షులు కట్ట నరసింహారెడ్డి, సభ్యులు ఎస్ హరికుమార్ రావు, ఎస్ వెంకటరెడ్డి, ఐరెడ్డి ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కల్యాణమస్తు షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

### ఆలరించిన సినీ నటి అనన్య

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కల్యాణమస్తు షాపింగ్ మాల్‌ను సినీ నటి అనన్య,స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు సరసమైన, నాణ్యమైన ధరలకు విక్రయించాలని షాపింగ్ యజమాని రావికంటి హరికృష్ణతో అన్నారు.అదేవిధంగా సినీ నటి అనన్య మాట్లాడుతూ హైదరాబాద్ తరహాలో పెద్దపల్లి ప్రాంతంలో



ఇంత గొప్ప షాపింగ్‌మాల్ నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు.ఈ ప్రాంత ప్రజలకు అతి తక్కువ ధరలకు లభించడం ఇంత గొప్ప విషయమని సినీనటి అనన్య అన్నారు.ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, యాంకర్ ప్రియా మస్రత్, నూగిల్లా మల్లయ్య, కమల్ కిషోర్ షరడా, బాలకిషన్ జకోటియా తదితరులున్నారు.

## మల్లన్న సన్నిధిలో ఎమ్మెల్యే తనయుడి జన్మదిన వేడుకలు

**ఓదెల ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెలశ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తనయుడు గోపి కృష్ణ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి కి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు తనయుడు గోపికృష్ణ జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశామని ఈ సందర్భంగా గోపికృష్ణ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ మల్లికార్జున స్వామి వేడుకున్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ తీర్థాల రాజార్నా నాగపురి రవి కంకణాల భాస్కర్ రెడ్డి బైరి రవి గౌడ్ రెడ్డి రజినీకాంత్ కొండ్ర లక్ష్మణ్ తాళ్లపల్లి శ్రీనివాస్ రాచర్ల రాకేష్ రేగుల సదానందం మాట్ల కుమారు మంద కొమురయ్య బండారి కుమార్ కాని గంటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కెజిబివి అభివృద్ధి పనులను పటిష్టంగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### అంతర్గాం మండలం ఎల్లంపల్లి కెజిబివిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



కెజిబివి అభివృద్ధి పనులను పటిష్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అంతర్గాం మండలం ఎల్లంపల్లి గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కెజిబివిలోని డార్మెంటరీ, బాలికల టాయిలెట్స్, కిచెన్ రూమ్ తరగతి గదులను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కెజిబివిలో డ్రైనేజీ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. కెజిబివికు రెండు వైపులా హై మాస్ లైట్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పిఆర్ డీఈ అప్పల్ నాయుడు, ఏఈ రాజ్ కుమార్, కేజిబివి ఎస్ఓ కల్పన, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## గంధరగోళంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు

### తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మేకల సాయిశ్వరీ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో ఉన్న 65వేల మంది అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు గంధరగోళంలో ఉన్నారని ఎఐటియుసి అనుబంధ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మేకల సాయిశ్వరి అన్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లను, ఆయాలను 65 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి రిటైర్మెంట్ చేసిన తరువాత వారికి టీచర్‌కు రూ.2లక్షలు, ఆయాలకు రూ.1లక్ష వారికి చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. అదే విధంగా అంగన్‌వాడీ టీచర్లకు సర్వీసును బట్టి సూపర్‌వైజర్ పోస్టులలో నియమించాలని, కనీస పెన్షన్ రూ.5వేలు చెల్లించకుండా గత 50 సంవత్సరాలుగా గౌరవ వేతనం పొందుతుండగా, ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ.18వేల వేతనం చెల్లించాలని, సెంటర్ అద్దెలు, గ్యాస్, ఆరోగ్య లక్ష్మి బిల్లులు ప్రతి నెలా చెల్లించాలన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలో 1000 పాఠశాలను ప్రీ ప్రైమరీ స్కూల్స్ నిర్వహించాలని, రూ.33కోట్లు కేటాయించడం, అదే విధంగా నాలుగేళ్ళు నిండిన చిన్నారులను మాత్రమే ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేర్చుకోవాలనే నిబంధనలు అంగన్‌వాడీ కేంద్రాలకు, నూతన విద్యా విధానం మధ్య తేడాలు స్పష్టమైన సమాచారం లేక అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఆందోళన చెందుతున్నారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్స్‌గా మారుస్తే టీచర్లను, ఆయాలను మొదటి ప్రాముఖ్యతగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఐసిడిఎస్‌లో ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అన్నారు. 50 సంవత్సరాల నుండి నిర్వహించబడుతున్న అంగన్‌వాడీ కేంద్రాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తూ వీరికి పోటీగా తాత్కాలిక పద్ధతిలో ఒక టీచర్, ఒక ఆయాను నియమించడానికి బదులుగా అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు వేతనాలు పెంచి అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలని, లేని యడల రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, భవిష్యత్ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## ఉరివేసుకొని వ్యక్తి మృతి

**జూలపల్లి,ప్రభాతవార్త:**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపల్లి పట్టణానికి చెందిన మేడుదుల రాజయ్య తండ్రి లక్ష్మయ్య, 49సం,, లు, యాదవ అనుమతడు కాచాపూర్ గ్రామ శివారులోని టీజీ జెన్కో కి సంబంధించిన 14 మైల్ మినీ హైడల్ ప్రాజెక్ట్ పవర్ ప్లాంట్ లో జూనియర్ ప్లాంట్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తాడు.అతనికి ఒక కొడుకు ఒక కూతురు సంతానం కాగా అతని కొడుకు అయిన సాయికుమార్ 2020 సంవత్సరంలో మేకల కావ్య అనునామీను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.వారికి మూడు సంవత్సరాల కొడుకు సంతానం కలడు, సాయికుమార్ ఎంబీఏ చదవడానికి 2022 సంవత్సరంలో యూకే దేశానికి వెళ్లి చదువు అయిపోయిన తర్వాత 2024 లో ఇండియా తిరిగి వచ్చినాడు.అతను యూకే లో ఉన్న సమయంలో తన భార్య అయిన కావ్య ఆమె యొక్క తల్లిదండ్రులతో కలిసి ఉండి సాయికుమార్ తిరిగి వచ్చిన తర్వాత కూడా ఆమె అత్తగారింటికి రాకుండా ఆమె తల్లిదండ్రులతోనే ఉంటుండగా ఇరువురి భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడి పంచాయతీలు జరుగుతున్నాయి. అట్టి కారణంగా మనస్థాపని గురైన రాజయ్య బుధవారం తేదీ 30.07.2025 రోజున ఉదయం 9:30 గంటల సమయంలో తను పనిచేస్తున్న పవర్ ప్లాంట్ లో ఉరి వేసుకుని చనిపోయినాడు అని మృతుడి భార్య అయినా మేడుదుల కవిత ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనైనది అని జూలపల్లి ఎస్ఐ సిహెచ్. సనత్ కుమార్ తెలిపారు.

## పెద్దపల్లి లేబర్ అధికారిని బదిలీ చేయాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



తక్షణమే పెద్దపల్లి అసిస్టెంట్ లేబర్ అధికారి హేమలతను బదిలీ చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కార్మిక శాఖ ఉన్నతాధికారులకు కార్మిక నాయకకుడు బొంకూరి కైలాసం, నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని వివిధ మండలాల పరిధిలో భవన నిర్మాణ కార్మికులు ఉన్నారని, వారికి లేబర్ కార్డులు ఇవ్వడంలో ఇక్కడి అసిస్టెంట్ లేబర్ అధికారి ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. లేబర్ కార్డులు ఇవ్వకపోవడంతో ఎందరో అసంఘటిత రంగ కార్మికులకు అన్యాయం జరుగుతోందని, లేబర్ కార్డుల ద్వారా రావాల్సిన బెనిఫిట్స్ అందడం లేదన్నారు. హేమలత బదిలీ చేసేవరకు పోరాడుతామని అందుకు గాను కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కమిటీ మెంబర్లుగా బొంకూరి కైలాసం, కన్నం లక్ష్మణ్, శంకనపల్లి లక్ష్మణ్, కోటగిరి పాపయ్య, బొంకూరి రాములు, అడ్లూరి ఈశ్వర్, పెర్క రాజేందర్, కత్తెరపాక ఎల్లయ్య, ఉప్పులేటి మొండయ్య, ఆరేపల్లి క్రాంతి కుమార్‌లను ఎన్నుకున్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో జాయింట్ డైరెక్టర్ శ్యామ్ లాల్ ప్రసాద్ ఆకస్మిక తనిఖీ



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటి జాయింట్ డైరెక్టర్ శ్యామ్ లాల్ ప్రసాద్ బుధవారం హుజురాబాద్ పట్టణంలోని కేసీ క్యాంపులో గల మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ తనిఖీలో ఆయన విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, పాఠశాల భవన నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ సందర్భంగా శ్యామ్ లాల్ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం సమయానికి ఆహారం అందించాలని సూచించారు. విద్యార్థుల పట్ల ఎటువంటి అశ్రద్ధను సహించబోమని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలోని వంట గది, డైనింగ్ హాల్, తరగతి గదులు, విద్యార్థుల వసతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆహార భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని, ఫుడ్ పాయిజనింగ్ జరగకుండా ప్యాక్ చేసిన ఆహార పదార్థాలపై గడువు తేదీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని హెచ్చరించారు.ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం సహించ కూడదని పునరుద్ఘాటించారు. బిల్డింగ్ అవసరాలపై దృష్టి ఏమైనా అవసరాలుంటే ఎస్టిమేషన్ వేయించి కాపీని వెంటనే పంపించాలని ఆదేశించారు. అలాగే పాఠశాల భవనానికి పెయింటింగ్ పనులను త్వరలో పూర్తి చేయించాలని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తమ విధులను సమయపాలనతో నిర్వర్తించాలని, విధుల పట్ల ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని శ్యామ్ లాల్ ప్రసాద్ స్పష్టం చేశారు. విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలో ప్రిన్సిపాల్ శారద, ఆర్ఐ రంజిత్ రెడ్డితో పాటు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పారమితలో ఘనంగా క్రీడా వేడుకలు

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:**
కొత్తపల్లి మండలంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో బుధవారం క్రీడా సాంస్కృతిక గృహాల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ టి.యస్.వి.రమణ క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. పాఠశాల క్రమశిక్షణలో భాగంగా విద్యార్థులను ఆజాద్,బోస్, ఝాన్సీ, తిలక్ అనే నాలుగు గృహాలుగా విభజించి వాటికి హౌస్ మాస్టర్, కో హౌస్ మాస్టర్, కెప్టెన్, వైస్ కెప్టెన్లను నియమించి విద్యార్థులచే ప్రమాణస్వీకారం చేయించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గృహాల వారిగా కవాతును నిర్వహించి, అతిథులకు గౌరవ వందనం చేశారు. హౌస్ మాస్టర్స్ గృహాల వారిగా పతాకాలను ఎగరవేసి,వారి బృందాన్ని పరిచయం చేశారు. విద్యార్థులచే నిర్వహించబడిన సాంసృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా॥ఇ. ప్రసాదరావు నూతనంగా ఎన్నికైన విద్యార్థులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్



ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు,రమణ, వినోద్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంతరావు , ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవాని, నిఖిత, హౌస్ కన్వీనర్స్ విజయ్, యస్.రాజు, సాంస్కృతిక సమన్వయకర్త సుష్మ, హౌస్ మాస్టర్లు, హౌస్ కెప్టెన్లు. పి.ఈ.టి.లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## నాణ్యమైన వైద్య సేవలు అందించండి

**◆కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం జిల్లాలోని కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించారు.ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్ పరిశీలించి రోగుల వివరాలు,అందుతున్న సేవలను తెలుసుకున్నారు. చికిత్స కోసం వచ్చిన రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఎన్ సీడీ రిపోర్టు, ఆబా,ఆరోగ్య మేళా కింద జరిగిన పరీక్షల వివరాలను తెలుసుకున్నారు.ఐపీ వార్డుకు వెళ్లి రోగుల పరిస్థితి ఆరా తీశారు. ఆపరేషన్ థియేటర్, లేబర్ రూమ్‌కు వెళ్ళి సౌకర్యాలు పరిశీలించారు.



గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. వారికి పరీక్షలు, మందులు సకాలంలో అందించాలని పేర్కొన్నారు.వారి వెంట జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి వెంకట రమణ, అధికారులు సనా, నాజియా తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక ఫైరింగ్ శిక్షణ ప్రారంభం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బుధవారం వార్షిక ఫైరింగ్ శిక్షణ ప్రారంభమైంది. కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శిక్షణ ప్రారంభించి స్వయంగా పాల్గొన్నారు.ప్రతి సంవత్సరం శిక్షణలో భాగంగా



అధికారులందరికీ ఈ ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహిస్తారని సీపీ గౌష్ ఆలం పేర్కొన్నారు. రెండు రోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. కరీంనగర్ కమిషనరేట్లోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలగందల్ ఫైరింగ్ రేంజ్‌లో ఈ ప్రాక్టీస్ జరుగుతోంది.ఈ ఫైరింగ్‌లో 0.9 ఎం ఎం పిస్టల్, ఏకె47 రైఫిల్ ,ఇతర ఫైర్ ఆర్మ్స్‌తో ప్రాక్టీస్ చేశారని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. కమిషనరేట్ పరిధిలోని అధికారులందరూ ఈ శిక్షణలో పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తారని ఆయన తెలిపారు.

## కేజీబీవీని సందర్శించిన జిసిడిఓ

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



చిగురుమామిడి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని గర్ల్స్ చైల్డ్ ఎడ్యుకేషన్ డెవలప్మెంట్ ఆఫీసర్(జిసిడిఓ) కృపారాణి బుధవారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న ఖాన్ అకాడమీ అండ్ ఫిజిక్స్ వాలా క్లాసులను పరిశీలించారు. అలాగే విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. అంతేకాకుండా మండల వైద్యాధికారి డాక్టర్ ఏంజిల్ ప్రిసిలతో కలిసి కిచెన్, స్టోర్, డైనింగ్ హాల్ తో పాటు పాఠశాల పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి కల్లేపల్లి సుజాత, సిఆర్ టి లు, కేజీబీవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాన్ని సందర్శించిన సెక్టోరల్ అధికారి

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**
చిగురుమామిడి మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరల్ అధికారి ఆంజనేయులు బుధవారం రోజున సందర్శించారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. భవిత కేంద్రంలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. అలాగే పలు రికార్డులను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం భవిత కేంద్రం కోసం నిర్వహించే ఆక్టివిటీ భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వి పావని, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రాబియా బాషిరి, స్పెషల్ ఎడ్యుకేషన్ స్కూల్ అసిస్టెంట్ లావణ్య, ఐఈఆర్ పి వంతడుపుల తిరుపతి, సిఆర్పి బెజ్జంకి ఆంజనేయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# కరీంనగర్ వార్త

## కొత్తపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ జి. రాకేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల వివక్ష, అంటరానితనం, నేరమని, సమాజం లో అందరు సమానమని, ఎవ్వరి హక్కులకు భంగం కలిగించవద్దని అందరు సోదరా భావంతో మెలగాలని అన్నారు. అనంతరం ప్రజలతో కలిసి సహపంకి భోజనం చేశారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ సూపర్ డెంట్ శ్రవణ్ హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య గౌడ్, జలపతి, ఎలకతుర్తి రాజయ్య, జితేందర్, గోదారి రాజమల్లు, నోముల సంపత్ గౌడ్, పసల నర్సయ్య, తిరుపతి, దాసరి శివ, గణేష్, జితేందర్, బాబు, మల్లయ్య, ప్రసాద్, మాచర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మడేలేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం అందించడం అభినందనీయం

**◆ తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్**

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



గన్నేరువరం మండల పరిధిలోని గునుకుల కొండాపూర్ గ్రామంలో ని మడేలేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కి దాతలు బేతేల్లి రాజేందర్ రెడ్డి, పర్ల రాజు విరాళం అందించడం అభినందనీయం అని తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమండ్ల బాస్కర్ అన్నారు.ఈసందర్భంగా తెలంగాణ రజక సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి సమ్మరాజు, రజక సంఘం అధ్యక్షుడు లింగంపల్లి అనిల్, రజక సంఘ సభ్యులను దాతలను బుధవారం మడేలేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ రజకుల ఆరాధ్య దైవమైన మడేలేశ్వర స్వామికి ప్రతి సంవత్సరం బోనాలు సమర్పిస్తామని రజక సంఘ సభ్యులు చెప్పడం చాలా సంతోషకరమని అన్నారు. మడలేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి దాతలను రజక సంఘ సభ్యులను సన్మానించడం ఆనందదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ సభ్యులు లింగంపల్లి లస్మయ్య, ధర్మయ్య, నరసయ్య , మారుతి, బెజ్జంకి నరసయ్య , నాగరాజ్, అజయ్, అభిలాష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## నీరు విడుదల చేయాలని మంత్రికి లేఖ రాసిన ఎమ్మెల్యే

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



శ్రీ రాం సాగర్ ప్రాజెక్టు నుండి సాగునీటికి ముందుగా చెరువులు బావులు నింపడం కోసం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లేఖ రాశారు.

# మంత్రి పొన్నం మాటలు.. రైతుల పట్ల బాధ్యతయుతంగా లేవు..



**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సంపత్‌రావు**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం ఎన్ని లక్షల ఎకరాలలో మెట్ట పంటలు, తరి పంటలు వేస్తున్నారో.. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల ద్వారా సమగ్ర సమాచారం తీసుకుని రైతాంగానికి కావల్సిన అన్ని రకాల మేలైన విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అందుబాటులో ఉంచుకుని రైతులకు ఇబ్బంది కల్గకుండా అందించడంలో ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా ఉపాధ్య క్షులు ఎర్రబెల్లి సంపత్‌రావు జమ్మికుంటలో రాష్ట్ర ప్రభుత్వం తీరుపై నిరసన వ్యక్తం చేసారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తనకేమి సంబంధం లేనట్టుగా తన బాధ్యతను విస్మరించి, కేంద్ర ప్రభుత్వం సరైనటువంటి ఎరువులు, కావల్సిన మేరకు రాష్ట్రానికి ఇవ్వడం లేదని ఆయన అనడం మంత్రి బాధ్యత రాహిత్యానికి నిదర్శనమని సంపత్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టిన నాటి నుండి రైతులు, రైతాంగ సమస్య పూర్తిగా గాలికి వదిలేసిందని ఆయన ఆరోపించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే రాష్ట్ర ప్రభుత్వం నిపుణులచే ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని రైతులు వేసే పంటలు వివరాలు, వాటికి కావల్సిన నివేదికలు తయారు చేసుకుని దాని ఆధారంగా ఎరువులు తెప్పించుకుని, రాష్ట్రం నలుమూలాల స్టక్ పాయింట్‌లలో ఉంచాలన్న కనీస పరిజ్ఞానం ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగా ఎక్కడ ప్రయత్నం చేసిన దాఖలాలు కనిపించడం లేదన్నారు. ఆ ముందు చూపు లేకపోవడం వల్లనే రాష్ట్రంలో రైతులు ఎరువుల కోసం అనేక ప్రాంతాలలో ఇబ్బంది పడవల్సి వస్తుందని, క్యూలైన్‌లలో నిలుచుండి పరిస్థితులు దాపరించాయని, ఇది పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని సంపత్ రావు ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ ఎలాంటి ఎరువుల కొరత లేదని చెప్పడం హాస్యస్పదమన్నారు. తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై నిందలు మోపడం సరైంది కాదన్నారు. అడగనిదే అమ్మ అన్న పెట్టదన్న విషయాన్ని మర్చిపోయి.. రాష్ట్రానికి సరిపడ సమగ్ర నివేదిక రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సమర్పించకపోవడం దురదృష్ట కరమన్నారు. ఎక్కడ చూసిన రైతులు తమ వ్యవసాయ పనులు, తమ కుటుంబ అవసరాలు వదలిపెట్టి ఎరువుల కోసం పడిగాపులు కాస్తున్నారని ఈ విషయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకపోలేకపోవడం వారికి రైతులపై ఉన్న చిత్తశుద్ధి బయట పడుతుందన్నారు. రైతాంగానికి సరిపడ ఎరువులు సరఫరా చేయలని ప్రభుత్వం తమ అసమర్ధతకు నిదర్శమని సంపత్‌రావు తీవ్రంగా దుయ్య బట్టారు. ఇప్పటికైన రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు రైతులకు ఎదురైన వాస్తవ పరిస్థితిని తెలుసుకుని రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవాలని సంపత్‌రావు విజ్ఞప్తి చేసారు. లేనిపక్షంలో రైతాంగం పక్షాన బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సంపత్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సర్కారు వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట.. ఒడితల ప్రణవ్



**ఆసుపత్రి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..**

**జమ్మికుంటప్రుజురాబాద్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గడిచిన 20 మాసాల కాలంలో విద్య, వైద్యం, రైతాంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ముఖ్యంగా సర్కారు వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. బుధవారం హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సంద ర్శించారు. ఆసుపత్రిలోని రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వైద్యం, భోజన సదుపాయాలు, పరిసరాల పరిశుభ్రతపై ఆయన ఆరా తీసారు. ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని ప్రణవ్ అన్నారు. ఇప్పటికే హుజురాబాద్, జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రులకు ఎన్‌డిఎఫ్ ఫండ్ ద్వారా ఒక్కొక్క ఆసుపత్రికి 15లక్షల రూపాయల చొప్పున 30లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. వాటికి సంబంధించిన పనులు కూడా పూర్తయ్యాయని కాంగ్రెస్ నేత ప్రణవ్ అన్నారు. ఆసుపత్రిలో సానిటేషన్, మెయింటెన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆసుపత్రి సూపరిండెంట్‌కు, ఆసుపత్రి సిబ్బందికి ప్రణవ్ సూచించారు. ప్రభుత్వం పేద, మధ్య తరగతి కుటుంబాలకు అధునాతన వైద్యం అందించడానికి ప్రత్యేక దృష్టి సారించిందని, ఎక్కడ రాజీ పడకుండా ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల కాలంలో వంద డెలివరీలు జరిగాయని, రోగులకు మరింత భరోసా ఇచ్చేలా చర్యలు అందించేలా ఆయన వైద్యులకు, సిబ్బందికి విజ్ఞప్తి చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురా బాద్, జమ్మికుంట, కమలాపూర్, వీణవంక, ఇల్లంద కుంట మండలాలకు ప్రభుత్వ ఆసుపత్రులలో మరింత మెరుగైన వసతుల కోసం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి మరిన్ని ప్రత్యేక నిధులు తీసుకువస్తానని ఆసుపత్రులకు భరోసాతో ప్రజలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రణవ్ అన్నారు. గతంలో ఉన్నదానికంటే ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కారం చూపిస్తున్నామని డాక్టర్ల కొరత లేకుండా కృషి చేస్తానన్నారు. సిబ్బంది కొరతపై జిల్లా కలెక్టర్, డిఎంఆండ్‌హెచ్‌వోతో మాట్లాడా మని ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ నారయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్గూరి కిరణ్, సందమల్ల బాబు, కె శ్రీనివాస్, వేముల పుష్పలతతో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# ప్రణవ్ బాబుపై చేసిన వ్యాఖ్యలు.. పోల్నేని ఉపసంహరించుకోవాలి..

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి**

**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** రాజకీయాలలో ఆరితేరిన వ్యక్తులైన, కొత్తగా రాజకీయాలలోకి వచ్చిన వారైన ఎదుటి నాయకులపై, రాజకీయ పార్టీలపై విమర్శలు చేసేటప్పుడు నియమాలకు కట్టుబడి వ్యక్తిగత విషయాలకు పోకుండా రాజకీయంగానే భాష పరిజ్ఞానంతో మాట్లాడాలే తప్ప.. వ్యక్తిగతంగా జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్య నారయణ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, హుజురాబాద్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబును " పప్పుచారు తినే వ్యక్తి అని.. ఆయనకు ఏమి తెలుసని" అనుచితంగా మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, న్యాయవాది మొలుగూరి సదయ్య తెలిపారు. రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తిగత మాటలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ప్రణవ్‌బాబు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జిగా పార్టీ ఇచ్చిన అన్ని హామీలను, ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలను నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజల గడప గడపకు చేరే విధంగా కృషి చేస్తున్నారన్నారు. అలాంటి వ్యక్తిని రాజకీయంగా తమదైన నియమాలకు కట్టుబడి ఎదుర్కోవాలే తప్ప.. వ్యక్తిగతంగా దూషించడం వల్ల బిఆర్ఎస్ నేత ఈమేజ్ పెరగదని ఆయన విలేకరుల సమావేశంలో ఖండించారు. కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలు దెబ్బతినే విధంగా సత్యనారయణ మాట్లాడే మాటలను తక్షణమే ఉపసంహరించుకోవాలని అధ్యక్షులు మొలుగూరి సదయ్య డిమాండ్ చేసారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేతలు గూడెపు సారంగపాణి, సుంకరి రమేష్, సాయిని రవి, ఎర్రం సతీష్‌రెడ్డి, యండి సలీం, పింగిలి రమేష్, చంద్రగిరి శ్రీనివాస్, తోట స్వప్న, అయోద్యగౌడ్, పొనగంటి రవీందర్, దొగ్గల భాస్కర్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# ఈనెల 31న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరానికి స్పాట్ ఆడిషన్లకు కౌన్సిలింగ్...

-- కళాశాల ప్రిన్సిపల్ ఇందిర...

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని నాగంపేట - గంగ్రపల్లి మధ్యలో ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల హుజురాబాద్ (బాలికలు) కళాశాలలో 2025-26 వ విద్యా సంవత్సారానికి గాను సొసైటి కార్యదర్శి ఆదేశానుసారం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపిసి - 1, బైపిసి - 1 లలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 31 గురువారం స్పాట్ ఆడిషన్లకు కౌన్సిలింగ్ నిర్వహించ బడునని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. ఇందిర ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినిలు మార్చి 2025 పదవ తరగతి లేదా తత్సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని, అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్స్ తో ఉదయం 9 గంటలకు కళాశాలకు వచ్చి విద్యార్థినిలు తమ పేరును నమోదు చేసుకోవాలని, మెరిట్, రిజర్వేషన్ ప్రతిపాదికన సీట్లు భర్తీ చేయబడునని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థినిలు అడ్మిషన్స్ పొందడానికి అర్హులని, అడ్మిషన్ల సమయంలో మీ సేవ నుండి పొందిన కులము, జనన ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ ఒరిజినల్ సర్టిఫికేట్లతో పాటు 3 సెట్ల జిరాక్స్ కాఫీలు అటెస్ట్ చేసినవి సమర్పించవలెనని తెలిపారు. 6 పాస్ ఫోటో సైజ్ (లెటెస్ట్) ఫోటోన్ సమర్పించాలని, అడ్మిషన్ పొందు విద్యార్థిని ఆదాయం ఆర్బన్ విద్యార్థినిలకు 2 లక్షల రూపాయలు, రూరల్ విద్యార్థినిలకు రూ. 1.50 లక్షలకు మించకుండా కలిగి ఉండాలని తెలిపారు. ఈ సర్టిఫికేట్లు 01.01.25 తర్వాత తీసుకున్నవి అయి ఉండాలని తెలిపారు.

# మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*

జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి యామ రవీందర్ తండ్రి యామ నర్సయ్య ఇటీవల మృతి చెందారు. జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామంలో బుధవారం వారి కుటుంబ సభ్యులను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కేటి సంజీవరెడ్డి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు జవ్వాజి కుమారస్వామి, యువజన విభాగం కన్వీనర్ అన్నం ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆరే రమేష్ రెడ్డి, నాయకులు గురుకుంట్ల రాజీరు, విష్ణు, మహేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఎల్ఐసి ఏజెంట్ల ఆర్థిక సాయం

**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ మాస్ రాజు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని హుజురాబాద్ ఎల్ఐసి ఏజెంట్స్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పంజాల ప్రభాకర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహ రెడ్డి, కోశాధికారి బాలసాని రవీందర్ లు పరామర్శించి సంఘం తరపున రూ. 25 వేల ఆర్థిక సాయం అందించారు. ఎల్ఐసి సంస్థ తరపున అందవలసిన బెనిఫిట్స్ సకాలంలో అందేలా కృషి చేస్తామని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. సంఘం సభ్యులు నాగవల్లి శ్రీనివాస్, కత్తి రమేష్, జక్కు శ్రీనివాస్, యార సమ్మయ్య, కడాలి అశోక్, పెండ్యాల సారంగపాణి, ముక్క మధు, ఒడ్డే రమేష్, కొండ తిరుపతి, జక్కే శ్రీనివాస్, సమ్మెట రఘు బాబు, బండారి కుమారస్వామి, అకినపల్లి శ్రీనివాస్, అరుణ్ కుమార్, దేవత రవి తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

జిల్లాలో 5 సంవత్సరాల వయస్సు లోపు పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంక్షేమ శాఖ పని తీరుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని 5 సంవత్సరాల లోపు పిల్లలందరి ఎత్తు, బరువు రెగ్యులర్ గా చెక్ చేయాలని, ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పిల్లలను కూడా తప్పనిసరిగా చెక్ చేసి సామ్ (బరువు తక్కువ),మామ్(ఎత్తు తక్కువ)పిల్లలను గుర్తించాలని అన్నారు.ప్రతి నెలా ప్రైవేట్ పాఠశాలలో చదివే పిల్లల ఎదుగుదల మానిటరింగ్ కోసం షెడ్యూల్ తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పోషక లోపం ఉన్న పిల్లలకు తప్పనిసరిగా బాలామృతం ప్లస్ సరఫరా చేయాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీల నమోదు 100శాతం ఉండాలని, మంథని సెక్టార్ లో 66 గర్భిణుల రిజిస్ట్రేషన్ జరిగితే,సుల్తానాబాద్, గర్రెపల్లి వంటి



సెక్టార్‌లలో 170 పైగా జరుగుతున్నాయని , లోపాలను గుర్తించి పూర్తి స్థాయిలో ప్రతి గర్భిణీ మహిళ అంగన్వాడీ కేంద్రంలో నమోదయ్యేలా చూడాలని అన్నారు. ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు సమన్వయంతో పని చేయాలని, ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ జరిగిన ప్రతి గర్భిణీ మహిళ తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలో రిజిస్టర్ కావాలని కలెక్టర్ తెలిపారు. గర్భిణిగా ఉన్నప్పుడు అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం తీసుకుంటే పిల్లల ఎదుగుదల బాగుంటుందని ప్రచారం చేయాలని అన్నారు. గర్భిణీ మహిళల రిజిస్ట్రేషన్ తో పాటు ప్రతి నెలా 21 రోజులు అంగన్వాడీ కేంద్రానికి తప్పనిసరిగా వచ్చేలా ఫాలో అప్ చేసుకోవాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రానికి తక్కువగా వచ్చే గర్భిణులను ట్రాక్ చేయాలని, ప్రతి గర్భిణీ మహిళకు పౌష్టికాహారం అందించాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల అటెండెన్స్ తక్కువగా ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.గర్భిణీ మహిళలు, బాలింతలు,5 సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందించడం కోసమే అంగన్వాడీ వ్యవస్థ ఏర్పాటు చేశామని, పిల్లలు అంగన్వాడీ కేంద్రానికి రాకపోతే వారి పోషణ సరిగ్గా ఎలా ఉంటుందని కలెక్టర్ ప్రశ్నించారు. అంగన్వాడీ కేంద్రంలో నమోదైన పిల్లల హాజరు వివరాలను రెగ్యులర్ గా సిడిపిఓ, సూపర్ వైజర్లు రివ్యూ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అంగన్వాడి సెంటర్ లో అవసరమైన పౌష్టికాహారం నిల్వలు, త్రాగు నీటి సరఫరా చెక్ చేసుకోవాలని అన్నారు. సూపర్ వైజర్లు ప్రతి రోజూ రెండు అంగన్‌వాడి కేంద్రాలను తనిఖీ చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత పాటించడం యొక్క ప్రాముఖ్యత గురించి సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సుల డ్రైవర్లు తప్పక రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- డ్రైవర్స్ ఏచిన్న తప్పుచేసినా స్కూల్ యాజమాన్యందే బాధ్యత
- పెద్దపల్లి డిసిపి కరుణాకర్
- విద్యా సంస్థల యాజమాన్యాలకు, బస్సు డ్రైవర్లకు అవగాహన

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం) ,ప్రభాతవార్త:**

స్కూల్ బస్సుల డ్రైవర్లు తప్పక రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, పాఠశాలల, కళాశాలల డ్రైవర్స్ ఏ చిన్న తప్పు చేసినా స్కూల్ యాజమాన్యందే బాధ్యతని పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఎసిపి మడత రమేష్ అన్నారు. గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని స్కూల్, కళాశాల యాజమానులు, బస్సు డ్రైవర్లకు గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అడ్డగుంటపల్లిలోని ఆద్య బంకెట్ హాల్‌లో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఎసిపి మడత రమేష్ హాజరై మాట్లాడారు. స్కూల్, యాజమాన్యాలు నైపుణ్యం గల డ్రైవర్లను నియమించుకోవాలని, పిల్లలను బస్సు ఎక్కించేటప్పుడు, దించేటప్పుడు నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బస్సులను నిలుపుదల



చేయాలన్నారు. డ్రైవర్లు ఓవర్ టేకింగ్ చేయవద్దని సూచించారు.బస్సు డ్రైవర్లు మద్యం సేవించి, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బస్సులలో ఫస్ట్ ఎయిడ్ కిట్, ఫైర్ సిలిండర్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు.బస్సులో సీట్లకు సరిపడా విద్యార్థులను మాత్రమే తీసుకెళ్లాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సిగ్నల్స్ వద్ద, మూల మలుపుల వద్ద, ప్రధాన కూడల్లా వద్ద వేగాన్ని నియంత్రించాలని,విద్యార్థుల భద్రత కోసం విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు జాగ్రత్త వహించాలని, బస్సు పూర్తిగా ఆగిన తరువాత పిల్లలను ఎక్కించడం, దించడం కోసం ఒక వ్యక్తిని విద్యార్థులకు సహాయంగా ఏర్పాటు చేయాలని అన్నారు. బస్సును ప్రతిరోజూ తనిఖీ చేయాలని, టైర్లు, బ్రేక్లు, ఇతర ముఖ్యమైన భాగాలను పరిశీలించాలని,ఏవైనా సమస్యలు ఉంటే, వాటిని యాజమాన్యంకు చెప్పి వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులను అప్రమత్తంగా ఉంచడం కోసం విద్యార్థులకు బస్సు భద్రతా నియమాల గురించి అవగాహన కల్పించాలని, బస్సులో ప్రవర్తన ఎలా ఉండాలో వారికి చెప్పాలని అన్నారు. బస్సులో అగ్నిమాపక యంత్రం ఉంచుకోవాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండాలని, సమయపాలన పాటిస్తూ సమయానికి బస్సును నడపడానికి ప్రయత్నించాలని అన్నారు. విద్యార్థులతో ఓపిక, సహనంగా ఉంటూ మంచి ప్రవర్తన తో ఉండాలని, పిల్లలకు ఏదైనా సమస్య తలెత్తితే, దానిని పరిష్కరించడానికి, యాజమాన్యం, తల్లితండ్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం ప్రయత్నించాలని, మీకు అవసరమైనప్పుడు తగినంత విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని టూటౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, మంథని సిఐ రాజు, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు, వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్ అనూష, ఎన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కిరణ్ రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, అంతర్గా ఎస్ఐ వెంకటేష్, కమాన్‌పూర్ ఎస్ఐ ప్రసాద్, రామగిరి ఎస్ఐ శ్రీనివాస్, మంథని ఎస్ఐ రమేష్, ముత్తారం ఎస్ఐ నరేష్, స్కూల్స్ కళాశాల ప్రిన్సిపల్స్, డ్రైవర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పతాంజలి యోగా మందిర్ పునః ప్రారంభం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 2 పరిధి పోతనకాలనీలోని ఆధుకరించబడిన పతాంజలి యోగా మందిర్‌ను జిఎం బి.వెంకటయ్య, సేవా అధ్యక్షురాలు వనజ వెంకటయ్య బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల,వారి కుటుంబసభ్యుల శారీరక, మానసిక ఆరోగ్య అభివృద్ధికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని,ఆధునీకరించిన యోగ మందిర్ స్థానిక ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకునేందుకు మార్గాన్ని చూపుతుందని ఈ మందిరాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ శ్యాంసన్, డిజిఎం సివిల్ ధనుంజయ, డివైఎస్ఇ వినయ్ సాగర్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులున్నారు.

# ఓదెల మల్లన్న ట్రస్ట్ బోర్డు ఏర్పాటు

**ఓదెల, ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం కు తెలంగాణ ప్రభుత్వం ట్రస్ట్ బోర్డును నియమించింది దేవాదాయ ధర్మాదాయ శాఖ జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం.300 (తేది: 29.07.2025) ప్రకారం,మొత్తం 13 మందిని బోర్డు సభ్యులుగా నియమించారు. నియమించిన ట్రస్ట్ బోర్డు సభ్యులు జంగం కోమురయ్య, కోదాటి మనోహర్ రావు, జిలుకా రవీందర్,కట్కూరి సమ్మిరెడ్డి, కొండ శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్,నాగపురి రవి, చీకట్ల మొండయ్య,తీర్థాల రాజా ర్నా, ఈరవేణ రవికుమార్, ఉప్పుల శ్రవణ్ కుమార్, గంట రమేష్, సమల యమున లను ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమించారు. అలాగే ఎక్స్ఆఫీసియో సభ్యునిగా ప్రధాన అర్చకులు ధూపం వీరభద్రయ్యను నియమించారు. ట్రస్ట్ బోర్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన తేదీ నుండి ఒక సంవత్సర కాలం పాటు పదవిలో కొనసాగనున్నారు. నియమితులైన ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చీకట్ల మొండయ్యతో పాటు సభ్యులు వీరి నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

# పెద్దపల్లి వార్త

## లింగాపూర్ గ్రామ అభివృద్ధి కోసం కేంద్ర మంత్రికి వినతి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**




అంతర్గాం మండలంలోని లింగాపూర్ గ్రామ అభివృద్ధి కోసం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి బుధవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఢిల్లీలోని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లింగాపూర్ గ్రామ అభివృద్ధి కోసం తగిన నిధులు కేటాయించేలా ఎన్టీపీసీ, సింగరేణిలకు ఆదేశాలు జారీ చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రభావిత గ్రామమైన లింగాపూర్ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎన్టీపీసీ సంస్థ ద్వారా లింగాపూర్ నుండి గోదావరి పంప్ హౌస్ వరకు సుమారు 3 కిలోమీటర్ల సీసీ రోడ్డు, ఇరువైపులా సైడ్ డ్రైన్స్ నిర్మించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సింగరేణి సంస్థ ద్వారా లింగాపూర్ నుండి మేడిపల్లి ఓసిపి4 వరకు సీసీ రోడ్డు నిర్మించేందుకు సింగరేణి సిఅండ్ఎండికి ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ రహదారి ద్వారా సుమారు 17 గ్రామాల మత్స్యకారులు గోదావరి గంగలో చేపల వేట కోసం ప్రయాణించేందుకు, అలాగే 17 గ్రామాల ప్రజలు పుణ్యస్నానాలు, కర్మకాండలు నిర్వహించేందుకు ఇది ప్రధాన మార్గమని ఆమె వివరించారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**




సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని సిఇఆర్ క్లబ్‌లో గైర్హాజరు ఉద్యోగులకు బుధవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. 2024 సంవత్సరంలో 100 మాస్టర్ల కంటే తక్కువ, 2025 జూన్ వరకు 50 మాస్టర్ల కంటే తక్కువ హాజరైన ఉద్యోగులకు ఈ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ కు 60 మంది గైర్హాజరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కౌన్సెలింగ్‌కు ముఖ్య అతిథిగా జిఎం బి.వెంకటయ్య హాజరై కౌన్సెలింగ్ ఇచ్చారు. సింగరేణిలో ఉద్యోగం అదృష్టమని, మీ తల్లిదండ్రులు వారసత్వంగా వచ్చిన ఈ అవకాశాన్ని కోల్పోవద్దని, ప్రతి ఒక్క ఉద్యోగి హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ శ్యాంసన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, డివైపిఎం వంశీధర్, సీనియర్ పర్సనల్ అధికారి సాధన్, సంక్షేమాధికారులు సాయికృష్ణ, నరేష్, సీనియర్ సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్, ఓసిపి 3 వకీలుపల్లి గనుల పిట్ సెక్రటరీలు, సేవా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్లంబర్ కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా ప్లంబర్ కాంట్రాక్టర్ అసోసియేషన్ కార్యాలయాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు బుధవారం ప్రారంభించారు. పెద్దపల్లి జిల్లా ప్లంబర్ కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్లంబర్ కాంట్రాక్ట్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తాం

రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం

మండలంలో 4వేలకు పైగా కొత్త రేషన్ కార్డులు

3,500 ఇందిరమ్మ ఇండ్లు

గత ప్రభుత్వం తెలంగాణ ఆత్మ గౌరవాన్ని తుంగలో తొక్కింది

కాంగ్రెస్ హయాంలోనే ఇండ్లు రేషన్ కార్డులు

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త** అర్హత కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తామని రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి రేషన్ కార్డులను కళ్యాణ లక్ష్మి ్మ షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసి ఆయన మాట్లాడారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డుల ఊసే లేకుండా పేదోళ్ల పొట్ట కొట్టారని, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వకుండా నియంత పరిపాలన కొనసాగించారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వడమే కాకుండా పేదోడి కడుపు నింపాలన్న సంకల్పంతో సన్న బియ్యం పంపిణీ చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియని ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం 38 మంది లబ్ధి దారులకు కళ్యాణలక్షి ్మ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు అభివృద్ధి పథంలో ఉన్నాయని అన్నారు గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో నియోజకవర్గంలో ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించలేదని అన్నారు నాడు 2004 నుండి 20 14 కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులను అందించారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నుండి ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డులను అందించలేదని అన్నారు మళ్ళీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే రేషన్ కార్డులకు ఇందిరమ్మండ్లకు శ్రీకారం చుట్టారని తెలిపారు ప్రతి ఇంటికి 2 వందల యూనిట్ల కరెంటు ఉచితంగా అందిస్తున్నామని మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు ఈకార్య క్రమంలో మండల తహసిల్దార్ పి నవీన్ కుమార్ మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు ఎంపీడీవో వేణు గోపాలరావు నయాబు తాసిల్దార్ వి శ్రీనివాస్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి త్రిపాల్ సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్, మాజీ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ నాయకులు ముద్దసాని రంగన్న మునిగాల సుధాకర్ గౌడ్ మునిగాల చందు గౌడ్ గంగారాం రాపల్లి ఐలయ్య ఆర్నకొండ రెడ్డి సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి కడారి శంకర్ కునమల్ల రాజశేఖర్ తోడేటి విద్యాసాగర్ తోడేటి డేవిడ్ రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ జి అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# చొప్పదండి వార్త

## కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పని చేయాలి

మల్యాల, ప్రభాతవార్త



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిపే ధ్యేయంగా పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని మల్యాల మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు, బుధవారం మల్యాల మండలం గుడి పేటలో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల వివరించి అత్యధిక స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసేందుకు కృషి చేయాలన్నారు, కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ గొట్టే హనుమ్నాడ్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరాపు తిరుపతి, ఉపాధ్యక్షులు నాగులపేట సంజీవ్, ఇట్టి రెడ్డి అంజిరెడ్డి, కటకం వినయ్, వెంకటేష్ ,బాబు, అనిల్ ,నరేష్ నరేందర్, ఆంజనేయులు ,శ్రీకాంత్, గంగాధర్ ,సల్మాన్, కమలాకర్, గంగాధర్ పాల్గొన్నారు

## మల్యాల లో కోతుల హల్ చల్

కోతుల దాడిలో వృద్ధురాలికి తీవ్రగాయాలు



**మల్యాల, ప్రభాతవార్త** మల్యాల మండలంలో కోతులు రెచ్చిపోతున్నాయి, గ్రామాల్లో గుంపులుగా వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడ మే కాకుండా మనుషులపై దాడులకు పాల్పడుతున్నాయి, తాటిపల్లి గ్రామంలో బుధవారం ఉదయం ఖాజాబీ (60) వృద్ధురాలు ఇంటి ముందు పండ్లు తోముతుండగా గుంపుగా వచ్చిన కోతులు ఆమెపై ఒక్క సారిగా దాడి చేశాయి, దీంతో ఆమె కుడి కన్ను పైభాగం తీ్వ్ర గా గాయపరచగా, రక్తస్రావానికి గురై అపస్మారక స్థితిలో పడిపోయింది, వెంటనే ఆమెను మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి టీకాలు ఇచ్చి వైద్య ్న అందించారు, కాగా,వందల సంఖ్యలో కోతులు గ్రామాల్లో విచ్చలవిడిగా తిరగ డం వల్ల పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు రోడ్డుపై నడవడానికి భయాందోళనలు చెందుతున్నారు, అంతేకాకుండా కోతులు ఇండ్లలోకి చొరబడి తిను పదార్థాలు ఎత్తుకెళ్లడం, నివారించే ప్రయత్నంలో అవి ఎదురు తిరగడం వల్ల అనేకమంది గాయాలపాలై ఆస్పత్రిలో చేరుతున్నారు, కోతుల బారి నుండి రక్షి ంచుకోవడానికి పలువురు ఇళ్లల్లో కర్రలు పట్టుకుని బెదిరించినా కూడా అవి బెదరకుండా ఎదురుదాడులకు పాల్పడడం వల్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారు, ఇప్పటికైనా, కోతులను తరలించి తమ ప్రాణాలను కాపాడాలని ఉన్నతాధికారులను ప్రజలు కోరుతున్నారు,

## శ్రీ నీలకంఠ స్వామి పునః ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న తుడి లచ్చన్న.



**రామడుగు,్ర పభాత వార్త:** రామడుగు మండలం గుడివెలుగుల పల్లి గ్రామంలో బుధవారం రోజున శ్రీ స్వయంభు నీలకంఠ స్వామి పున:ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు,టీ ఎల్ యువసేన అధినేత,సామాజిక వేత్త తుడి లచ్చన్న ను ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, మరియు టీ ల్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## బోర్ ప్రారంభించిన బీజేపీ నాయకులు



**గంగాధర, ప్రభాత వార్త :** గంగాధర మండలం గర్శకుర్తి గ్రామం లో పోచమ్మ ఆలయం ప్రాంగణంలో భక్తుల సౌకర్యం కొరకు మండల బిజెపి నాయకులు నూతన బోర్ కు మోటారు బిగించి బుధవారం బోర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు పంజాల ప్రశాంత్, చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్,శ్రీ పతి ్నచద్రశేఖర్, కోడిత్యాల సురేష్, దాసరి ఆంజనేయులు,కత్తి లక్ష ్మణ్,తిరుపతి, శ్రీనివాస్, చిందాం ఆంజనేయులు, దాది మోహన్,నందయ,రామస్వామి,రాజశేఖర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## గీత కార్మికునికి గాయాలు



**కమలాపూర్, ప్రభాత వార్త:** కమలాపూర్ మండలంలోని మాదన్నపేట గ్రామానికి చెందిన జనగాని ఓడెలు (55) వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కి కళ్ళు తీసే క్రమంలో చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. గమనించిన గ్రామస్థులు హన్మకొండలోని ప్రైవేట్ హాస్పటల్ కి తరలించినట్లు గ్రామానికి చెందిన మండల రఘుపతి తెలిపారు. ప్రభుత్వం అతని కుటుంబానికి ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## కొండపాకలో సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన పూలపల్లి ఉమాదేవి అనారోగ్యానికి గురై ఆసుపత్రి లో చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ కు హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ వద్ద దరఖాస్తు చేసుకోగా ఇటీవల ప్రభుత్వం నుండి చెక్కు మంజూరు కాగా మంగళవారం హుజురాబాద్ లో జరిగిన చెక్కుల పంపిణీకి హాజరు కాకపోవడంతో ఆ చెక్కు ను బాధితురాలికి అందజేయాలని వీణవంక మండల కేంద్రానికి చెందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ మాదాసు సునీల్ ను ఆదేశించగా, సునీల్ బుధవారం కొండపాక గ్రామంలో ఆ గ్రామ నాయకులతో కలిసి అందజేశారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఓరెం శ్రీనివాస్, గ్రామ నాయకులు మ్యాడగోని శ్రీనివాస్, ఆవాల రామకృష్ణ, మొగిలి, సతీష్ లు ఉన్నారు.

## రుక్మాపూర్ మాజీ సర్పంచ్ కర్రె శ్రీనివాస్ కాంగ్రెస్ లో చేరిక

చొప్పదండి ప్రభాతవార్త,



మండలంలోని రుక్మాపూర్ మాజీ సర్పంచ్ కర్రె శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమంతో పాటు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నిజాయితీతో కూడిన ప్రజా పరిపాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయనకు ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని అందరికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, గ్రామ ఇంచార్జి ముద్దం తిరుపతి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మునిగాల చందు, గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి రమేష్, మార్కెట్ డైరెక్టర్ పత్తిపాక నరేశ్, మాచర్ల జయంత్, పినిశెట్టి కొమురయ్య, కుమ్మరి అంజయ్య, శ్రీనివాస్, తీట్ల కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు...

# నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

### ◆చిట్టాపూర్‌లో అదనపు 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం
### ◆ విద్యుత్ శాఖ ఎస్.ఈ సుదర్శనం

మెట్ పల్లి,ప్రభాతవార్త:



విద్యుత్‌వినియోగదారులకు,రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడం, పారదర్శక,వేగవంతమైన సేవలు కొనసాగించడం విద్యుత్ సంస్థ లక్ష ్యం అని జగిత్యాల జిల్లా ఎన్పీడీసీఎల్ ఎస్ఈ సుదర్శనం అన్నారు. మండలంలోని మెట్ల చిట్టాపూర్ సబ్ స్టేషన్‌లో రూ.85 లక్షలతో ఏర్పాటుచేసిన అదనపు 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ను బుధవారం ఎస్.ఈ సుదర్శనం ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని విద్యుత్ సబ్ స్టేషన్ లకు రెండవ ప్రత్యామ్నాయ 33కేవీ అంతర్గత లైన్ల నిర్మాణం చేస్తున్నామని,అందులో దాదాపు 70 శాతం పూర్తి చేశామని తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సైతం అత్యంత తక్కువ సమయంలో రెండవ లైన్ నుండి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు. రైతులు మోటారు పంపుసెట్లకు కెపాసిటర్ లు బిగించుకొని ఓవర్ లోడ్,లో ఓల్టేజ్ సమస్యలు అధిగమించవచ్చని, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా రక్షి ంచుకోవచ్చని, అందుకు రైతులు విద్యుత్ సిబ్బందికి సహకారం అందించాలని కోరారు.వినాయక విగ్రహాల శోభాయాత్ర మార్గంలో అధికారులు ముందస్తుగా సర్వే నిర్వహించి ఎత్తు తక్కువగా ఉన్న లైన్ లను గుర్తించి కొత్త స్తంభాలు అమర్చి, ప్రమాదాలను నివారించాలని సూచించారు.

**వనమహోత్సవం..**

సబ్ స్టేషన్ ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఎస్ఈ



సుదర్శనం ఆధ్వర్యంలో సుమారు 25 మొక్కలు నాటారు.అన్ని సబ్ స్టేషన్ లలో కనీసం 45 చొప్పున మొక్కలు నాటాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.విద్యుత్ లైన్లకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలు మాత్రమే ఎప్పటికప్పుడు తొలగించాలని,చెట్టు పూర్తిగా తొలగించి నష్టం కలిగించినట్లయితే చర్యలు తప్పవని సిబ్బందిని ఆదేశించారు. ఈకార్యక్రమంలో మెటుపల్లి డీఈ మధుసూదన్,డీఈ ఎమ్మార్టీ గోపికృష్ణ, డీఈ టెక్నికల్ గంగారాం, ఏడీఈ లు మనోహర్,రాజు, ఏఈ లు అజయ్, రహీం,పంచాయతీ కార్యదర్శి కీర్తి దివ్య,నాయకులు శేఖర్ రెడ్డి,ఆకుల రాజారెడ్డి,విద్యుత్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## కాంగ్రెస్ నాయకుని తల్లిని పరామర్శించిన కృష్ణారావు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు షేక్ మొహమ్మద్ తల్లి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతుండగా..రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు షేక్ మహ్మద్ ఇంట్లో బుధవారం ఆయన తల్లిని పరామర్శించారు.జువ్వాడి కృష్ణారావు వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి, షేక్ మహమ్మద్, తదితరులు ఉన్నారు.

## మెట్ పల్లి డివిజన్ పోలీసులకు ఎస్పీ ప్రశంశ పత్రాలు అందజేత

మెట్ పల్లి,ప్రభాతవార్త:



మెట్ పల్లి డీఎస్పీ రాములు తో పాటు డివిజన్ పోలీసులకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన క్రైం మీటింగ్ లో నగదు,ప్రశంశపత్రాలు అందచేశారు.ఈసందర్భంగా జగిత్యాల ఎస్పీ కార్యాలయంలో జరిగిన అర్ధవార్షిక క్రైం సమావేశంలో మెట్ పల్లి డివిజన్ పోలీసుల పనితీరుని మెచ్చుకున్నారు.ఇందులో భాగంగా మల్యాల కొండగట్టు లో జరిగిన హత్య కేసులో నిందుతుల్ని అరెస్ట్ చేయడంలోను,గంజాయి ని అరికట్టడంలోను ఎస్.ఐ ల కృషి ని ఎస్పీ ప్రశాంసించారు.కార్యక్రమంలో భాగంగా డియస్పి రాములు,మెటుపల్లి సీఐ అనిల్ కుమార్,మెట్ పల్లి ఎస్సై కిరణ్ కుమార్,ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ కుమార్,ఎఎస్సై జమీల్, కానిస్టేబుల్ లు స్టిఫిన్ విశాల్,ప్రణయ్,మల్లేష్ లకు జిల్లా ఎస్పీ నగదు బహుమతి తో పాటు, ప్రశంస పత్రాలు అందచేశారు. మెటుపల్లి డివిజన్ పోలీసులు రివార్డులు అందుకోవడంతో.. డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## శివంగాలపల్లి సైబర్ నేరాలపై అవగాహన

-ఎస్సై ప్రశాంత్ రెడ్డి.

ప్రభాత వార్త కోనరావుపేట:



కోనరావుపేట మండలంలోని శివంగాలపల్లి గ్రామంలో సైబర్ నేరాలు మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె. ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు మాదక ద్రవ్యాల వినియోగం అధికంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు ఈ విషయంలో చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఫోన్ కాల్స్ ద్వారా బ్యాంకు అధికారులుగా నటిస్తూ వ్యక్తిగత సమాచారాన్ని పొందే మోసాలు, ఫేక్ లింకుల ద్వారా డేటా దొంగతనం, ఫిషింగ్ ఎస్ ఎం ఎస్ లు, సోషల్ మీడియాలో ఫేక్ ప్రొఫైల్‌ల ద్వారా వేధింపులు, నకిలీ ఉద్యోగ అవకాశాల పేరుతో మోసాలు జరుగుతున్నట్లు తెలిపారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా పంపే నకిలీ అప్లికేషన్లను డౌన్‌లోడ్ చేయడం ద్వారా పర్సనల్ డేటా దొంగతనం చేయబడుతుందన్న హెచ్చరికను ప్రజలకు ఇచ్చారు. ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నారని లేదా అమ్ముతున్నారని గమనించిన వారు డయల్ 100 లేదా 1908 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికలలో యువతకు 20 శాతం సీట్లు కేటాయించాలి

**◆యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట ప్రణయ్**

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు 20 శాతం సీట్లు కేటాయించాలని కోరుట్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట ప్రణయ్ ఆధ్వర్యంలో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కు బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. జువ్వాడి నర్సింగరావు సానుకూలంగా స్పందిస్తూ కేటాయిస్తామని యువత రాజకీయాల్లో యాక్టివ్ గా పాల్గొనాలని నర్సింగరావు అన్నారు. యువతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అద్యక్షులు పెంట ప్రణయ్ తేజ, మెట్పల్లి పట్టణ అద్యక్షులు జెట్టి లక్ష్మణ్,మల్లాపూర్ మండల ఉపాధ్యక్షులు బాల్సని ప్రణయ్ గౌడ్,మెట్పల్లి మండల ఉపాధ్యక్షులు మిట్టపల్లి భూమేష్, మెట్పల్లి ఎస్సీ సెల్ అధ్యక్షులు దాసరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. బుధవారం రుద్రంగి మండల కేంద్రంలోపోలీస్ స్టేషన్ భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో విద్యుత్ తీగలు సమస్య పరిష్కారం కోసం సెస్ డైరెక్టర్, నాయకులతో కలిసి సెస్ చైర్మన్ చిక్కారామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం కోసం కేటాయించిన స్థలంలో విద్యుత్‌తీగలు అడ్డుగా వస్తున్నాయని ఎస్ఐ తమ దృష్టికి తీసుకురాగా సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. త్వరలోనే పోలీస్ స్టేషన్ కోసం కేటాయించిన స్థలం నుండి విద్యుత్ స్థంబాలను తరలించి సమస్య పరిష్కారిస్తామన్నారు. మండలంలో ప్రజలకు, రైతులకు అందు బాటులో ఉంటూ విద్యుత్‌సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్లు ఆకుల గంగారాం, పొన్నాల శ్రీనివాస్, ఎస్ఐ బి శ్రీనివాస్, నాయకులు గంగం మహేష్,దప్పుల అశోక్, చెప్యాల గణేష్, చిలుక పెంటయ్య, సెస్ అధికారులతో పాటు పాల్గొన్నారు.



## ఎస్బిఐ కస్టమర్ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఎస్బిఐ బ్యాంకు ఏర్పాటుకు కృషి చేస్తా: ఎమ్మెల్యే విజయరమణారావు**

ఓదెల ,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ప్రజల సౌకర్యం కొరకు మాజీ ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్న స్వామి నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్బిఐ కస్టమర్ సర్వీస్ సెంటర్ ను బుధవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రారంభించారు అనంతరం ఓదెల మండల కేంద్రంలో అధిక జనాభా ఉందని పెద్ద మొత్తంలో లావాదేవీలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఓదెలలో ఎస్బిఐ బ్యాంకు ఏర్పాటు చేయాలని మాజీ ఎంపిటిసిలు బోడకుంట లక్ష్మి చిన్న స్వామి లు ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు వినతి పత్రం అందజేసినారు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి పూజలలో ఎస్బిఐ బ్యాంకు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీకట్ల మొండయ్య బోడకుంట రాజన్న పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ తీర్థాల రాజా రామ్ జంగా కొమురయ్య అంబాల కొమురయ్య ఏఎంసి మాజీ డైరెక్టర్ బోడకుంట నరేష్ బైరి రవి అల్లం సతీష్ దాసరి కోటి మార్క సతీష్ కొండ్ర లక్ష్మణ్ రాచర్ల రమేష్ రేగుల సదానందం మాట్ల కుమార్ తాళ్లపల్లి సునీల్ కట్కూరి సమ్మిరెడ్డి ,రెడ్డి రజినీకాంత్ గోపతి ఎల్లయ్య గోపతి తిరుపతి రాచర్ల రాకేష్ అసంశెట్టి కృష్ణ గడిగొప్పుల నరేష్ బోడకుంట రామచంద్రం తోపాటు మాజీ ఎంపిటిసిలు సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదివారా స్వామి జయంతి ఉత్సవాలకు తరలిరండి

రామగిరి,ప్రభాతవార్త:



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివారహస్వామి జయంతి ఉత్సవాలకు భక్తులు భారీ ఎత్తున తరలి రావాలి అని ఆలయ ఈవో కాంత రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు కల్వకుంట్ల వరప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం శ్రీ ఆది వరహాస్వామి ప్రాంగణంలో స్వామివారి కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 5 నుండి 7వ తేదీ వరకు శ్రీ ఆదివార స్వామి జయంతోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ జయంతి ఉత్సవాలకు ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణలోని నలుమూలల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై విజయంతో చేయాలని కోరారు. మూడు రోజులపాటు నిత్యభిషేకం ,ఆది వరహా హవనము మరియు భూ ఆదివారహ స్వామి వారి కల్యాణోత్సవం వివిధ కార్యక్రమాలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామానుజ, కల్వల సంతు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై తిరిగే ఆవులకు యాజమానులే బాధ్యత వహించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రోడ్లపై తిరిగే ఆవులకు యాజమానులే బాధ్యత వహించాలని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణంలో రాత్రి, పగలు అని తేడా లేకుండా ఆవులు రోడ్లపై సంచరిస్తూ వాహనల రాకపోకలకు ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, ఈ క్రమంలో వాహనదారులు ప్రమాదాలకు సైతం గురవుతున్నారని,ఆవులు కూడా రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరుగుతుందని తెలిపారు.ఆవుల యజమానులు వాటిని ఇండ్లలోకి తీసుకవెళ్ళాలని,లేని యెడల రెండు రోజుల్లో పశువైద్య అధికారులు, పోలీస్ అధికారుల సమన్వయంతో మున్సిపల్ సిబ్బంది చేత గోశాలలకు తరలించడం జరుగుతుందని,గోవుల యాజమానుల కు భారీ జరిమానాలు విధిస్తామని అన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో రైతుల సంక్షేమానికి కృషి

**మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకన్న**

మంథని,ప్రభాతవార్త:



మంథని వ్యవసాయ మార్కెట్ పరిధిలోని రైతుల సంక్షేమం కోసం మంత్రి శ్రీధర్ బాబు అండదండలతో నిరంతరం కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న అన్నారు. బుధవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనరల్ కు కేటాయించిన మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో కాంగ్రెస్ పార్టీకి కట్టుబడి గత 40 సంవత్సరాల నుండి పనిచేస్తున్న తనను గుర్తించి బీసీ కులానికి చెందిన తనకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కేటాయించారని ఆయన అన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన మంత్రి శ్రీధర్ బాబుకు తనతో పాటు తన కుటుంబం అంతా రుణపడి ఉంటుందని ఆయన అన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవ అప్పగించిన పార్టీ అధిష్టానం నిర్ణయానికి అనుగుణంగా ఈ ప్రాంత రైతాంగానికి నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్షవేనా మోహన్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు శ్రీరంభట్ల సంతోషిని, ఆకుల కిరణ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా సయ్యద్ సయిూద్ అన్వర్

రామగిరి,ప్రభాతవార్త:



కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన సయ్యద్ సయిూద్ అన్వర్ ను నియమిస్తూ పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ నియామక ఉత్తర్వులను అందజేశారు. మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా పనిచేసిన వైనాల రాజు ను ఇటీవలే కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఖాళీ ఏర్పడింది. దీంతో మండల కన్వీనర్ గా ఉన్న అన్వర్ ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచనల మేరకు మక్కాన్సింగ్ ఉత్తర్వులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. తన నియమకానికి కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబుకు మరియు శీను బాబుకు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపిటిసి దామోదర్ అంబిరి శ్రీనివాస్, కొలిపాక సుజాత జంగిల్ కుమార్ ఇనగంటి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత ఐలు శ్రీనివాస్ సంస్మరణ సభ

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత ఐలు శ్రీనివాస్ సంస్మరణ సభను ఆయన నివాసం ఓదెలలో కుటుంబ సభ్యులు,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన నేత్రదాత ఐలు శ్రీనివాసు చిత్రపటానికి మండల అధ్యక్షులు కొండ్రవేణు కార్యదర్శి క్యాతం మల్లేశం నివాళులు అర్పించారు.కార్యక్రమానికి హాజరైనవారికి నేత్ర,అవయవ దానాలపై అవగాహన కల్పించారు.సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను భార్య కళావతి, కుమారులు రవితేజ,ఆకాష్ లకు అందజేసారు.కార్యక్రమంలో నాగపురి పైడి రాజు,మార్క సతీష్,మార్క సదానందం,ఐలు స్వామి ,రామినేని సునీల్, నేత్రదానం చేసిన కుటుంబసభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, లింగమూర్తి, డాక్టర్ భీష్మాచారి, వాసు, రామకృష్ణారెడ్డి , రమేష్ ధన్యవాదాలు తెలిపారు.




## డిఆర్‌పి బృందం సందర్శన

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని ముత్తారం కాంప్లెక్స్ పరిధిలో గల ముత్తారం, పారుపల్లి, శాలగుండ్లపల్లి, అడవి శ్రీరాంపూర్, ఓడేడు, ఖమ్మంపల్లి, సీతంపేట, ఇప్పలపల్లి, సందరెల్లి, జిల్లలపల్లి గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను డిస్ట్రిక్ట్ రిసోర్స్ పర్సన్స్ బృందం బుధవారం సందర్శించింది. పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ అమలు, విద్యార్థుల ప్రగతిని ఈ సందర్భంగా బృందం సభ్యులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్.హరిప్రసాద్, ప్రధానోపాధ్యాయులు సుహాసిని, పద్మాదేవి, జిల్లా రిసోర్స్ పర్సన్స్ కె.ప్రవీణ్, దేవేందర్ రెడ్డి, ఎస్.సంపత్ రెడ్డి, రవి, కిరణ్, ప్రభాకర్ రెడ్డి తదితరులున్నారు.

## స్వర్ణకుంట రహదారికి మరమ్మతులు చేయండి

**శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేసిన అన్వర్**

రామగిరి,ప్రభాతవార్త:



కమాన్‌పూర్ మండల శివారులోని రహమతుల్లా మోరి నుండి వయా చౌట వాగు ద్వారా స్వర్ణకుంట వరకు మెటల్ రోడ్డు వేయాలని కోరుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు బుధవారం కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ వినతి పత్రం అందజేశారు. వర్షాకాలంలో రైతులకు పోవుటకు ఇబ్బందికరంగా మారిందని దీంతో మందు బస్తాలు తలపై మోసుకొని వెళ్లే దుస్థితి నెలకొందని దీనికి గాను ఫార్మేషన్ మెటల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కాగా సుమారు ఈ మూడు కిలోమీటర్ల రోడ్డుకు గుండారం ,రాజాపూర్ ,కిష్టం పల్లి ,కమాన్ పూర్ తోపాటు కల్వచర్ల కు చెందిన రైతులు ఈ దారి వెంట వెళ్లాల్సి వస్తుందని, పూర్తిగా బురదమయం మారడంతో వాహనాలు వెళ్ళలేని స్థితిలో మందు బస్తాలు మోసుకెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని మంత్రికి వివరించారు. గతంలో కూడా తమరికి పలువురు రైతులు వినతిపత్రం అందజేయడం జరిగిందని ఈసారి తప్పకుండా రోడ్డు వేసి రైతుల బాధలు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంబీరి శ్రీనివాస్, ఇనగంటి చిన్నారావు పలువురు పాల్గొన్నారు.

## తల్లి, కొడుకు అదృశ్యం: కేసు నమోదు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం కాసర్లగడ్డలో నివాసముండే కొమిరె రేణుక, కొమిరె మహేందర్ అదృశ్యమైనట్లు ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. రేణుక భర్త కొమిరె భీమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తాను ఓ స్క్రాప్ షాపులో పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నానని, అయితే ఈ నెల 15న పని మీద బయటకు వెళ్లి వచ్చి చూసే సరికి తన భార్య, కొడుకు కనిపించడం లేదని, దీంతో చుట్టూ పక్కల వెతకడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ ఆచూకీ లభించలేదని పేర్కొన్నారు. ఇదే స్క్రాప్ షాప్‌లో పని చేసే మరో వ్యక్తి కూడా ఈ నెల 16 నుంచి కనిపించడం లేదని, తన భార్య, కొడుకును అతనే తీసుకొని వెళ్లిపోయాడని తనకు అనుమానం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు బీమయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి అడ్లూరి

ఎండపల్లి,ప్రభాతవార్త

ధర్మారం, ఉమ్మడి వెల్గటూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్,నాయకులు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు. ఈ సందర్భంగా మంత్రి నూతనంగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమమే ప్రభుత్వ ధ్యేయం అని మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ అన్నారు, మండలంలోని రాజారాంపల్లి గ్రామంలోనీ ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి మంత్రి హాజరై మాట్లాడుతూ,ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని,మంత్రి అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నాయకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే బూటకపు ఆరోపణ లు చేస్తున్నారని అన్నారు. ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ



లను క్రమబద్ధంగా అమలు చేస్తూ వస్తున్నామని మంత్రి పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, మండల నాయకులు నూతనంగా చేరిన కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు,

# సైబర్ నేరాలపై కళా బృందంచే అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎస్ బి ఐ బ్యాంకు వద్ద సాంస్కృతిక కళాబృందం చే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ మోసాలపై ఎస్బిఐ ఆధ్వర్యంలో సంచార వాహనం ద్వారా గొల్లపల్లి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ వద్ద ఖాతాదారులకు కళాబృందం చే అవగాహన కల్పించారు.అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్‌ను క్లిక్ చేస్తే, మీ మొబైల్‌లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని కళాబృందం సభ్యులు నాటిక,పాటల రూపంలో ప్రదర్శించారు.బ్యాంకు మేనేజర్ల మంటూ ఫోన్ చేసి ఓటిపి, ఏటీఎం కార్డు నెంబరు అడిగితే చెప్పవద్దని అలాంటి సమయంలో జాగ్రత్తలు వహించాలని సూచించారు.ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ జె కార్తిక్, ఫీల్డ్ ఆఫీసర్ సృజన్,క్యాషియర్ శ్రీనివాస్,సిబ్బంది వెంకటేష్,క్రాంతి పాల్గొన్నారు.

## కేజీబీవీలో 6,7వ తరగతి స్పాట్ అడ్మిషన్లు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో ఖాళీగా ఉన్న 6,7 వ తరగతుల లో విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారి (ఎస్ వో) పద్మ ఒక ప్రకటన లో తెలిపారు.ప్రవేశం పొందే విద్యార్థులు వారి విద్యార్హత ధృవీకరణ పత్రాలతో పాటు ఆధార్, ఇతర ధృవీకరణ పత్రాలు తీసుకురావాలని స్పెషల్ ఆఫీసర్ సూచించారు.

## నిత్యాన్నదాన ట్రస్ట్‌కు లక్ష విరాళం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నిత్యాన్నదానం ట్రస్ట్‌కు హన్మకొండ వాస్తవ్యులు పావని ప్రతాప్ దంపతులు బుధవారం లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఆలయ సహాయ కార్యనిర్వహణ అధికారి జి. శ్రవణ్‌కుమార్, డొనేషన్ కౌంటర్ క్లర్క్ రుద్ర సమీరకు ఈ విరాళాన్ని అందజేశారు. అన్నదానానికి విరాళం అందజేసిన దాతలక కార్యనిర్వహణాధికారి ధన్యవాదాలు తెలిపారు.

## రాజన్నను కుటుంబ సమేతంగా దర్శించుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే బూక్య మురళీ నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు స్వస్తి వచన పూర్వకంగా ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఆలయంలో పవిత్రమైన కోడె మొక్కును ఎమ్మెల్యే సమర్పించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్యాణ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ పర్యవేక్షకులు జి.శ్రీనివాస శర్మ వారికి శేష వస్త్రం కప్పి, స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. దర్శనానికి వచ్చిన ఎమ్మెల్యేను ఆలయ ఈఓ రాధాబాయి మర్యాదపూర్వకంగా కలిశారు. వీరి వెంట ఆలయ ఇన్‌స్పెక్టర్ నూగూరి నరేందర్, ప్రొటోకాల్ విభాగం సీనియర్ అసిస్టెంట్ మహేష్, జూనియర్ అసిస్టెంట్ సింహాచారి, ఇతర ఆలయ సిబ్బంది ఉన్నారు.

## కొత్తపేటలో సివిల్ రైట్స్ డే

చందుర్తి జులై 30 ప్రభాతవార్త

చందుర్తి మండలం కొత్తపేట గ్రామంలో బుధవారం పౌర హక్కుల దినోత్స వం( సివిల్ రైట్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా అంటరానితనం నిర్మూలన కోసం గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు, ఈ సందర్భంగా ఆర్ఐ శ్రీనివాస్ , హెడ్ కానిస్టేబుల్ మల్లేశం లు మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు, గ్రామంలో ఎవరైనా అంటరానితనాన్ని ప్రదర్శిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ గ్రామస్తులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త

## రాయితీపై యంత్ర పరికరాల కొరకు మహిళా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరణ

### మండల వ్యవసాయ అధికారి మహేష్

ఎండపల్లి, ప్రభాతవార్త



మండలంలోని రైతులకుకేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీ కరణ ఉప పథకం (ఎస్ఎంఎఎం) కింద రైతులకు రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయుటకు, రైతుల నుండి దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుంది. అని మండల వ్యవసాయ అధికారి కే మహేష్ తెలిపారు, ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మహేష్ మాట్లాడుతూ, సన్న, చిన్నకారు, ఎస్సీ, ఎస్టీ లకు చెందిన మహిళా రైతులకు 50!! రాయితీ, మిగతా రైతులకు 40!! రాయితీ లభిస్తుందని, రాయితీపై అందించే యంత్ర పరికరాల వివరాలు ,సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్, 3,బ్రష్ కట్టర్ 2,పవర్ టిల్లర్ 1,రోటవేటర్స్ 7,స్ట్రా బేలర్ (గడ్డి కట్టలు కట్టు యంత్రం)1,బ్యాటరీ స్ప్రేయర్స్ 123,పవర్ స్ప్రేయర్స్ 20,పవర్ వీడర్ 1,కేజీ వీల్స్ ,కల్టివేటర్ ,డిస్క్ హ్యారో,రోటో పడ్లర్,ఎం బి ప్లవ్ 9, అందుబాటులో ఉన్నాయనిఆసక్తి కలిగిన రైతులు మండల వ్యసాయాధికారి లేదా క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులని గాని సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ప్రమోద్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త



బస్తీ దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ స్థానిక వైద్యులను ఆదేశించారు. ధర్మపురి పట్టణంలోని బస్తీ దవాఖానను బుధవారం ఆకస్మికంగా ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి,ల్యాబ్ పరీక్షల రికార్డులను పరిశీలించారు. టీకాలు సకాలంలో అందించాలని వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన వెంట ప్రోగ్రాం అధికారి రవీందర్, వైద్యాధికారి వివేక్, సి హెచ్ ఓ శాంతి శ్రీ తదితరులున్నారు.

## ధర్మపురిలో నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

ధర్మపురి,ప్రభాతవార్త:

స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని ఎస్ హెచ్ గార్డెన్ లో గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ బాధ్యులు పిన్న శ్రీనివాస్, మామిడాల రవీందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఇట్టి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుందని, ఇట్టి వైద్య శిబిరాన్ని కంటి సమస్యలు ఉన్నవారు సద్వినియోగించుకోవాలని ప్రకటనలో వారు తెలిపారు.

## నేడు దట్నూర్ లో పౌర హక్కుల దినోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

ప్రతి నెల చివరి రోజున నిర్వహించే పౌర హక్కుల దినోత్స వం నేడు మండలం లోని దట్నూర్ లో నిర్వహించనున్నట్టు తహసిల్దార్ వరందన్ ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభమవుతుందని వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన అధికారులు హాజరవుతారని పౌరుల హక్కులు,చట్టాల గురించి తెలుసుకోవాలని ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు

# ప్రజాసంక్షేమమే.. కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ◆ ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నాం
## ◆ఒడితల ప్రణవ్ బాబు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమమే పరమావధిగా ప్రణాళిక బద్ధంగా 20నెలలుగా అవిశ్రాంతంగా రేయింబగలు కృషి చేస్తుందని ప్రజా ప్రభుత్వం అనధికాలంలోనే ప్రజల మన్ననలు పొందిందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు అన్నారు. హుజురాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రణవ్ బాబు మాట్లాడుతూ రాజకీయ పార్టీలలోని నాయకులు ఎవరైన ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలే తప్ప.. ఎన్నికల అనంతరం ఒట్లేసిన ప్రజల కోసం, వెయ్యని ప్రజల కోసం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలే తప్ప. రాజకీయాలు చేయడం అవివేకం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి హుజురాబాద్‌లో తమ దృష్టి నియోజకవర్గ అభివృద్ధిపైననే ఉందన్నారు. బిఆర్ఎస్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి రాజకీయాలపై దృష్టి పెట్టి అభివృద్ధిని పక్కనపెట్టి చిల్లర రాజకీయాల మీద ఆయన దృష్టి కేంద్రీకరించి, సమయాన్ని వృధా చేస్తున్నారని అది సరైందికాదని కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ బాబు హితవు పలికారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ నాడు, నేడు పాల్పడిన సూత్రదారులు, పాత్రదారులు బిఆర్ఎస్ నేతలే అని, పార్టీ నాయకులే ఆధారాలతో సహా ఋజువైందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడే రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్‌ను అడ్డుకున్నారని ఇప్పుడు అది పెద్ద సమస్య కాదన్నారు. రాష్ట్రంలో ప్రజాసంక్షేమం కోసం ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తెలంగాణ ప్రభుత్వం పనులకు మోక్షం కల్పిస్తున్న విషయాన్ని ప్రణవ్ గుర్తు చేసారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి కేసిఆర్, కేటిఆర్‌ల మెప్పు పొందడానికి రాజకీయాలలో ఏదో ఒక సమస్యను సృష్టించుకోవడం సోషల్ మీడియా ద్వారా లబ్దిపొందే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. హుజురాబాద్ నియోజకవర్గానికి త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల వస్తున్నదని ప్రణవ్ తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై తాము దృష్టి పెట్టామని ఎండిఎఫ్ ఫండ్ కింద 10కోట్లు రూపాయలు మంజూరు చేస్తే.. అభివృద్ధి చేస్తున్నామని కాంగ్రెస్ నేత ప్రణవ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల మనోభావాలకు అనుగుణంగా విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తున్నదని, గడిచిన 18నెలల కాలంలో హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు పాఠశాలలకు కోటి 13లక్షల రూపాయల నిధులు వెచ్చించామన్నారు. అలాగే నీటి సమస్యకు కోటి రూపాయలు ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. 2021 ఉప ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు అడ్డగోలుగా ప్రొసిడింగ్‌లు ఇచ్చి, ఒక్క పని కూడా చేయలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలో రానున్న కొద్ది రోజుల్లో కులసంఘాలు, మహిళా భవనాలతో పాటు ఆంజనేయస్వామి దేవాలయ ప్రహారీ, 20లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలో జరుగుతాయన్నారు. ప్రభుత్వ ఎంజెపి పాఠశాలల్లో ఈ యేడు ఘణనీయంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. అన్ని మండల కేంద్రాలలో సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని ప్రణవ్ బాబు తెల్పి చెప్పారు.

### ◆ఆరు గ్యారెంటీలను ప్రతి ఇంటికి చేరవేస్తున్నాం

తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఆరు గ్యారెంటీ అమలును పకడ్బందీగా అమలు చేస్తున్నామని కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు తెల్పిచెప్పారు. ఆరు గ్యారెంటీలపై ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు కళ్లులేని కబోధుళ్ల హస్యాస్పాదంగా మాట్లాడుతున్నారని ప్రణవ్ బాబు ఆవేదన వ్యక్తం చేసారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఉచిత బస్సుల ద్వారా కోటి 30లక్షల టికెట్లు మహిళలకు అందజేసి, 52కోట్ల రూపాయలను మహిళలకు ఆదా చేయడం జరిగిందన్నారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రూపాయల వరకు ఋణమాఫీ చేసిన విషయాన్ని ప్రణవ్ బాబు గుర్తు చేసారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతాంగానికి తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతు భరోసా కింద ఇచ్చిన ఘనత భారతదేశంలో ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సన్నవడ్లకు రైతులకు పూర్తిస్థాయిలో బోనస్ అందజేసామని ఆయన తెల్పిచెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్లలో చేసిన అప్పులకు ప్రతి నెల 5-6 వేల కోట్ల రూపాయల వడ్డీ కట్టవల్సి వస్తుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల వల్ల ఒక్కొక్క పేద కుటుంబానికి నెలకు 6000రూపాయలు ఆదా అవుతుందన్నారు.

### ◆బిజెపి, బిఆర్ఎస్‌లు ములాఖత్‌లు.. గల్లీలో లొల్లి.. ఢిల్లీలో బాయ్.. బాయ్..

భారతీయ జనతా పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎప్పుడో చీకటి ఒప్పందాలు చేసుకున్నారని వారి ఇరువురి ములాఖత్‌లో బలమైన ఒప్పందాలు ఉన్నాయని, ఆ ఒప్పందాలను మరింత బలపరుస్తూ, బిజెపి ఎంపి సిఎం రమేష్, బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేస్తారని చెప్పడంతో ఒక్కసారిగా కేటిఆర్ ఎందుకు ఉలిక్కి పడుతున్నారని కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ సూటిగా ప్రశ్నించారు..? అసలు ముందుగా బిజెపి ఎంపి ఇంటికే కేటిఆర్ ఎందుకు వెళ్లాడో... తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని ఒడితల ప్రణవ్ డిమాండ్ చేసారు. తమ సొంత లాభం కోసం పార్టీ విలీనానికి వెనుకాడని కేటిఆర్ రాష్ట్ర ప్రయోజనాలను ఏం కాపాడుతారని ప్రణవ్ బాబు విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు. బిజెపి, బిఆర్ఎస్ నాయకులు ఇక్కడ తెలంగాణ గల్లీల్లో ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటారని, ఢిల్లీలో ములాఖత్ అయి బాయ్.. బాయ్ అంటూ చెట్టపట్టాలు వేసుకుని తిరుగుతారని ప్రణవ్ ఆరోపించారు. తెలంగాణ ఇచ్చిన, తెలంగాణ తెచ్చిన కాంగ్రెస్ పార్టీనే తెలంగాణను సర్వతాముఖాభివృద్ధికి తోడ్పడుతుందని కాంగ్రెస్ నేత ప్రణవ్ తెలిపారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గ్రామాగ్రామాన జెండా ఎగురవేస్తుందని ప్రణవ్ జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్, హనుమాన్ దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్, కమలాపూర్ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్, జమ్మికుంట మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, గూడెపు సారంగపాణి, ఎక్కటి సంజీవ్‌రెడ్డి, దేశిని కోటి, బాల్సాని రమేష్ గౌడ్, పర్వురాం రావు, సుంకరి రమేష్, సలీంపాషా, నేరెళ్ల మహేందర్‌గౌడ్, సందమల్ల బాబు, సాయిని రవి, కొల్లూరి కిరణ్, పర్లపల్లి నాగరాజు, వేముల పుష్పలత, తోట స్వప్న, పాతకాల అనిల్, పుల్ల రాధ, పూదరి రేణుక శివకుమార్ గౌడ్, గన్ను అశోక్‌లతో పాటు వందలాది మంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# కోనరావుపేట ఒడ్డెర కాలనీలో ప్రబలిన విష జ్వరాలు

## ⊙20 రోజులుగా పెరుగుతున్న జ్వరాలు..
## ⊙ఇద్దరికి డెంగీ నిర్ధారణ

ప్రభాతవార్త కొనరావుపేట:

కోనరావుపేట: మండలకేంద్రంలో విషజ్వరాలు ప్రబలుతున్నాయి. గత ఇరవై రోజులుగా వడ్డెర కాలనీలో ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారు. వీరిలో ఇద్దరికి డెంగీగా నిర్ధారణ అయినట్లు తెలిసింది. కోనరావుపేట మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో సుమారు 20 మంది జ్వరాలతో బాధపడుతున్నారు. గత 20 రోజుల నుంచి ఒకరి తర్వాత మరొకరు జ్వరాల బారిన పడుతున్నారు. వడ్డెర కాలనీకి చెందిన శివరాత్రి లక్ష్మి కి డెంగీ జ్వరం రాగా సిరిసిల్ల జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చింది. సూర నందిని అనే చిన్నారికి విష జ్వరం రావడంతో సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది కాలనీకి చెందిన శివరాత్రి రాజవ్వ రాములు దండుగుల వెంకటేష్ విజయ్ తో పాటు మరి కొందరికి జ్వరం రావడంతో ప్రభుత్వ వైద్యులు ఖాళీల్లో చికిత్స చేశారు విషయంగా ఉన్న వారిని సిరిసిల్ల ప్రభుత్వా సుపత్రికి తరలించారు పారిశుద్ధ్యత లోపం వడ్డెరకాలనీలో పారిశుధ్య పనులు సక్రమంగా లేకపోవడం వారికి సమస్యగా మారింది. రహదారులపై,



ఇళ్ల సమీపంలో మురికినీరు నిల్వ ఉండడంతో అందులో దోమలు పెరిగి కాలనీ ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు కాలనీలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు మురికి రావడం దీంతోనే జ్వరాలు అధికంగా వస్తున్నాయి అని కాలనీవాసులు అన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా కాలనీవాసులను ఆదుకొని బారిన పడకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఆగస్టు 10 నాటికి జిల్లాలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలి

## ◗ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
## ◗పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఆగస్టు 10 నాటికి జిల్లాలో ప్రతి పంచాయతీ రాజ్ ఏఈ పరిధిలో మంజూరు చేసిన అభివృద్ధి పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాబోయే 5 సంవత్సరాల వరకు ఎటువంటి పనులు చేపట్టాల్సిన అవసరం రాకుండా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ తరపున మంజూరు చేసిన అభివృద్ధి పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని, స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో కోడ్ ఇబ్బంది రాకుండా ముందస్తుగా పనులు గ్రౌండ్ చేసి పెట్టుకోవాలని, ఆగస్టు 10 నాటికి ప్రతి ఏఈ పరిధిలో మంజూరు చేసిన పనులు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు చేయాలి

## ◗ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

నిబంధనల ప్రకారం పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో రోగుల సంక్షేమం కోసం జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీ మేరకు పశు కళ్యాణ్ సమితి ని వెటర్నరీ ఆసుపత్రుల పర్యవేక్షణ, పశువుల సంక్షేమం నిమిత్తం పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. పశు కళ్యాణ్ సమితి ను జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కన్వీనర్ గా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కమిటీలో ప్రతి పంచాయతీ నుంచి డి.పి.ఓ. ను, అదే విధంగా జిల్లా పరిధిలో ఉన్న 4 ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన 13 మండలాలకు 13 మంది సభ్యులను నియమించాలన్నారు. జిల్లాలోని పశువుల ఆరోగ్య స్థితిగతులను మెరుగు పర్చడం, వెటర్నరీ ఆసుపత్రుల అభివృద్ధి, ఆధునీకరణకు కృషి, పశు వైద్య కార్యక్రమాల నిర్వహణలో సహకారం, పశు వైద్యం పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ప్రజలను విస్తృతంగా పాలనలో భాగస్వామ్యం చేయడం లక్ష్యంగా ఈ పశు కళ్యాణ్ సమితి పని చేస్తుందని అన్నారు. జిల్లా స్థాయిలో పశు కళ్యాణ్ సమితి లను సొసైటీ రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం రిజిస్టర్ చేయాలన్నారు. పశు కళ్యాణ్ సమితి ఏర్పాటు సంబంధించి చేపట్టిన చర్యల రిపోర్ట్ ను జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి 15 రోజులలో హెడ్ ఆఫీస్ కు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.వెటర్నరీ హాస్పిటల్స్ నిర్మాణానికి అనువైన స్థలాలను, ఇతర వసతులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి డిపిఓ షరీఫుద్దీన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అండగా ఎమ్మెల్యే

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అండగా నిలిచారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు తరగతి గదులలో డెస్కుల కొరత ఉందని ఎమ్మెల్యే గారికి తెలియజేయడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బుధవారం విద్యార్థులకు డెస్క్ లను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యం తో ఎలాంటి సమస్య తీర్చడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మానకొండూర్ శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణకి,జిల్లా కలెక్టర్ కి,జిల్లా విద్యాధికారి, మండల అధికారికి ప్రజాప్రతినిధులకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## పేద విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నాగారం గ్రామానికి చెందిన దుంపెట నాగరాజు రమ దంపతుల కుమార్తె దక్షి త మధ్యప్రదేశ్ లోని కట్నీ లో గల ఆల్ ఇండియా సైనిక్ పాఠశాల లో 7 వ తరగతి చదువుతుంది. 7 వ తరగతి కోసం 2 లక్షల 50 వేలకు పైగా ఫీజు చెల్లించాల్సి ఉండగా, తమది పేద కుటుంబం అని, తమ కుమార్తె చదువుకు ఆర్థిక సహాయం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను విద్యార్థిని తల్లిదండ్రులు వేడుకున్నారు. వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ విద్యార్థిని దక్షి త చదువు నిమిత్తం 1 లక్ష రూపాయల చెక్కును సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఛాంబర్ లో విద్యార్థిని తండ్రి నాగరాజు కు అందజేశారు. జిల్లా కలెక్టర్ కు దక్షి త తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## భజన మండలి కళాకారులకు సర్టిఫికెట్ ల పంపిణి

ఇల్లంతకుంట,



కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా రామలింగేశ్వర స్వామి కళాబృందం సభ్యులు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు.కళాకారులకు జానపద కళా బృందం మండల అధ్యక్షులు కామల్ల ఎల్లేష్ వండర్ వరల్డ్ సర్టిఫికెట్లను అందించారు. ఈ సందర్భంగా మండల జానపద కళా మండల అధ్యక్షుడు కామల్ల ఎల్లేష్ మాట్లాడుతూ ఈ నెల 23న కరీంనగర్ లోని కళాభారతి లో జరిగిన కళా బృందాల ఆధ్యాత్మిక భజన మహోత్సవం లో జంగారెడ్డిపల్లె గ్రామానికి చెందిన శ్రీ రామలింగేశ్వరకళా బృందం రికార్డు సాధించిందన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు ఈదుల రవీందర్ రెడ్డి,సభ్యులు చక్రధర్ రెడ్డి, రమణా రెడ్డి, యాదగిరి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బద్దెనపెల్లి లో మోదీ గిఫ్ట్..

..తంగళ్ళపల్లి,ప్రభాతవాం





..మోదీ గిఫ్ట్ పేరు తో పదవ తరగతి విద్యార్థులకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సి,ఎస్,ఆర్ నిధులతో అందజేసిన సైకిల్స్ ను బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డ వేణి గోపి తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో అందజేశారు.ఈ మేరకు విద్యార్థులు,విద్యార్థినులు ఆనందంతో సైకిళ్లు అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గోపి మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న 86 మంది 10వ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేయడం జరిగిందన్నారు.విద్యార్థులు సైకిళ్లను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ బైసికిళ్లు విద్యార్థుల విద్యార్ధ పయనాన్ని సులభతరం చేయనున్నాయి అని పేర్కొన్నారు.స్కూల్‌కు వెళ్లే సమయంలో తల్లిదండ్రులకు ఉండే భారం తగ్గనుంది అని తెలిపారు.బీజేపీ ప్రభుత్వ సంకల్ప ఫలితంగా నిరుపేద విద్యార్థులకు మోదీ గిఫ్ట్ అని వెల్లడించారు.విద్య ప్రోత్సాహానికి ఇటువంటి కార్యక్రమాలు మరింత చేపట్టాలని అన్నారు.మోదీ పాలనలో అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లోకి చొచ్చుకువస్తున్నాయని తెలిపారు.10 వ తరగతి ఫలితాల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలి అని అన్నారు.అనంతరం సైకిల్స్ పంపిణీ చేసిన బండి సంజయ్ కుమార్,బీజేపీ నాయకులకు 10వ తరగతి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డ వేణి గోపి,బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి,మండల బిజెపి అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావ్,మండల ప్రధాన కార్యదర్శి ఇటికాల రాజు,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి వినయ్,నాయకులు ఆసాని లింగా రెడ్డి,పొన్నం శ్రీనివాస్,ముత్యం,రవి,నాగుల శ్రీనివాస్,రాజు రావ్,సుధాకర్,వంశీ,జూకంటి అఖిల్,నరేష్,సందీప్,ప్రిన్సిపల్ రాజు నాయక్, నాయకులు ,కార్యకర్తలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### .ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందాన్ని చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

.నూతనకల్.. జులై 30 తర్వాత వార్త..



అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయ చేయడంతో పాటు ప్రతి ఒక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం అందజేయడం,అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేదింటికలను నెరవేర్చి రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కళ్ళలో ఆనందాన్ని నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీచేసి మాట్లాడారు.గత పది సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకోలేదని, జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో సన్నబియ్యం పంపిణీ, హుజూర్నగర్ లో నూతన రేషన్ కార్డుల పంపిణీ, తిరుమలగిరిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. అర్హులైన నిరుపేదలకు,ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పేదలకు రేషన్ కార్డులు, ఇల్లు లేని వారికి ఇండ్లు,విద్యార్థులకు మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచి అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.ఇది పేదల ప్రభుత్వమని ఎప్పుడు పేదలకు అండగా ఉంటామని తెలిపారు.నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ మాట్లాడుతూ మండలంలో 1959 నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని,మొత్తం 6398 మంది నూతన రేషన్ కార్డు సభ్యుల పేర్లు నమోదు చేయడం జరిగిందని,అర్హులైన ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు కొరకు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అర్హులైన,నిరుపేద,ఇల్లులేని వారికి మండలంలో 280 మంది ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. దశలవారీగా 5 లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మందుల సామేల్ శంకుస్థాపన చేశారు.తదుపరి దిర్శనపల్లి గ్రామంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవరావు,మండల స్పెషల్ ఆఫీసర్ యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ వెంకన్న, పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ,తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,ఆయా శాఖల అధికారులు,సిబ్బంది, రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష తులసి పూజ

### ఆండాళ్ గోష్టి భక్త బృందం ఆధ్వర్యంలో బదరి నారాయణ జయంతి వేడుకలు

సూర్యాపేట టౌన్, జూలై 30, ప్రభాతవార్త:

కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం బదరీ నారాయణ తిరునక్షత్ర వేడుకలు ఆండాళ్ గోష్టి భక్త బృందం ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి సహస్రనామాలతో లక్ష తులసి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా లోకానికి అష్టాక్షరీ మంత్ర ప్రదాత అయిన నారాయణోడి పుట్టినరోజు ప్రతి సంవత్సరం నిర్వహించడం జరుగుతున్నదని పట్టణంలోని అష్టాక్షరి మంత్ర దీక్ష పొందిన భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని సహస్రనామాలతో స్వామివారికి లక్ష తులసి పూజ నిర్వహించారు అనంతరం భక్తులందరికీ తీర్థప్రసాదాలు అన్నప్రసాదాలు అందజేశారు. నేడు సుదర్శన మహా యాగంనేడు శ్రీ సుదర్శన జయంతిని పురస్కరించుకొని ఆలయంలో ఉదయం 10 గంటల నుండి శ్రీ సుదర్శన మహాయాగాన్ని నిర్వహిస్తున్నట్లు వేణుగోపాలాచార్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి తరించవలసిందిగా వారు కోరారు.



## వ్యక్తి అదృశ్యం

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం మంగేల గ్రామానికి చెందిన రామడుగు కొండయ్య తండ్రి మోనయ్య 64 సంవత్సరాల వయస్సు గల వ్యక్తి 29 తేదీ రోజున ఉదయం 10 గంటల సమయంలో ఇంట్లో నుండి వెళ్లిపోయి ఇంటికి తిరిగి రాలేదని అదే రోజు మధ్యాహ్నం 12 గంటల సమయంలో గోందుగూడెం బస్ స్టాప్ వద్ద జన్నారం వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ఎక్కినట్లు సీసీ కెమెరాలలో రికార్డు అయినదని అని తన భర్త ఆచూకీ కనుగొనాలని కొండయ్య భార్య రామడుగు సుశీల ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్.ఐ రాజు తెలిపారు.ఏవారికైనా అతని ఆచూకీ తెలిసినచో ఎస్ఐ ఆఫ్ పోలీస్ బీర్పూర్ పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించలని తెలిపారు.

## జర్నలిస్టు సంఘ నాయకులను సన్మానించిన ఐఎంఏ వైద్యులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఇటీవల నూతనంగా ఎన్నికైన జర్నలిస్టు యూనియన్ జిల్లా కార్యవర్గాన్ని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, సంపూర్ణ చారి, కోశాధికారి వేణుగోపాల్, ఉపాధ్యక్షులు హరికృష్ణ, హైదర్, సహ కార్యదర్శులు చంద్రశేఖర్, రాజకుమార్, చింత నరేశ్, కార్యవర్గ సభ్యులను ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ హేమంత్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసరెడ్డి లు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ హితమే ధ్యేయంగా పనిచేస్తున్న పాత్రికేయులకు వైద్య పరంగా తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హుస్సేన్‌నాయక్‌ను కలిసిన

## బాధిత కుటుంబ సభ్యులు

మహబూబాబాద్ టౌన్,జూలై30,ప్రభాతవార్త:



ఇల్లందు నియోజకవర్గం కామెపల్లి మండలం పింజరమడుగు గ్రామానిక చెందిన చిప్పల శ్రీనివాసరావు, వారి కుటుంబ సభ్యులను కులం పేరుతో దూషించి కర్రలతో శ్రీనివాసరావు కాలు విరగగొట్టిన విషయంలో కేసు ఫైల్ అయినా పోలీసులు అరెస్ట్ చేయకపోవడాన్ని నిరసిస్తూ బాధితులు బుధవారం టిడిపి పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్‌రావు ఆధ్వర్యంలో జాతీయ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన హుస్సేన్‌నాయక్ దాడికి పాల్పడ్డవారిని వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులకు తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్, సత్యనారాయణ, రామ్మూర్తి, బాధిత కుటుంబ సభ్యులు ఆనంద్, ఈశ్వరి, లక్ష్మి, రేణుకలు పాల్గొన్నారు.

## నేడు గురుకులంలో ఇంటర్ స్పాట్ అడ్మిషన్లు

ములకలపల్లి, జూలై 30 ప్రభాతవార్త :

ములకలపల్లిలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో 2025-2026 విద్యాసంవత్సరానికి ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో మొదటి సంవత్సరానికి ఖాళీ సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.సునీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 31న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, అడ్మిషన్కు వచ్చే వారు కుల, జనన, ఆదాయ ధృవీకరణ పత్రాలు, ఎస్ఎస్సీ మార్కుల మెమో, ఒరిజినల్తో పాటు జిరాక్స్ కాపీలు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు వెంట తెచ్చుకోవాలని, సర్టిఫికెట్ల పరిశీలన పూర్తయ్యాక అదేరోజు సాయంత్రం 4 గంటలకు ఎంపికైన విద్యార్థుల జాబితా ప్రదర్శిస్తామన్నారు.

## విద్యతోపాటు నైపుణ్యాల అభివృద్ధి

ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామకృష్ణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త




తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ నైపుణ్య, విజ్ఞానాభివృద్ధి సంస్థ పై ఓరియెంటేషన్ కార్యక్రమంజగిత్యాల ప్రభుత్వం మహిళ డిగ్రీ కళాశాల అటానమస్, జగిత్యాల ఆధ్వర్యంలో బుధవ్వార నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యతోపాటు నైపుణ్యాల అభివృద్ధి సాధించిన వారికే ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయి కాబట్టి విద్యార్థులు తప్పకుండా వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి ఇతరుల కంటే ముందంజలో ఉండాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తప్పకుండా టాస్క్ లో రిజిస్టర్ చేసుకొని తమ్మును తాము నవీకరించుకోవాలని తెలిపారు.టాస్క్ రీజినల్ మేనేజర్ గంగా ప్రసాద్ టాస్క్ యొక్క పనితీరు, టాస్క్ అందించు ప్రోగ్రాముల వివరాలు తెలిపారు. ఒకే వేదిక పై పలు కంపెనీల ఖాళీలు ,వాటి కి కావలిసిన అర్హత, అప్లికేషన్ కూడా టాస్క్ ద్వారా సులభతరం అని వివరించారు. టాస్క్ ట్రైనింగ్, ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్ ద్వారా విద్యార్థుల ప్రొఫైల్ కు బలం కలుగుతుంది అని కోఆర్డినేటర్ జి.నీరజ తెలిపారు.ఈ కార్యక్రమంలో జి.తిరుపతి, డా. ప్రమోద్ కుమార్, జి. చంద్రయ్య , రహీమ్, వరప్రసాద్, వాసవి, రామచంద్రం, శ్రీలత, సంగీత రాణి, సుజాత, మల్లికార్జునజమున, విద్యార్థులు పాల్గొన్నారు.

### హత్యకేసులో నిందితులకు శిక్ష పడేలా చేసిన

### రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను అభినందించిన జిల్లా ఎస్పి

మహబూబాబాద్ టౌన్,జూలై30,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కొరుకొండపల్లి గ్రామంలో పదేళ్ల కిందట 14అక్టోబర్2015న జరిగిన హత్య కేసుకు సంబంధించి కేసు విచారణ జరిపిన సెషన్స్ కోర్టు ఈ నెల 24న ముగ్గురు నిందితులకు జీవిత ఖైదు శిక్ష, ఒక్కొక్కరికి రూ. 25వేల జరిమానా విధించడం జరిగింది. ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషిచేసిన మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సర్వయ్య, కోర్టుడ్యూటీ ఆఫీసర్ శ్రీదేవ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ గణేష్ ఆనందలను బుధవారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ శాలువాతో సత్కరించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ న్యాయానికి న్యాయం చేకూర్చే బాధ్యతను నిబద్ధతతో నిర్వహించిన మా పోలీస్, న్యాయ బృందంపై గర్వంగా ఉందన్నారు. ఈ తీర్పు నేరస్థులపై న్యాయం ఎలా పనిచేస్తుందో తెలియజేస్తుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కేసుల్లో మరింత సమర్థవంతంగా వ్యవహరించాలని అన్నారు.

## బోడకాకరతో బోలెడు లాభాలు

చిన్నగూడూరు,జూలై30,ప్రభాతవార్త:



బోడ కాకరకు మరో పేరు అడవి కాకర అని కూడా పిలుస్తారు. కూరగాయాలో అన్ని సీజన్‌లో దొరికినా బోడకాకర మాత్రం కేవలం కొద్ది రోజులు మాత్రమే దొరుకుతుంది. ఇవి ఎక్కు వగా అటవీ ప్రాంతంలో దొరుకుతాయి. ఇది సీజన్ కూరగాయ కావడంతో ధర కూడా బాగానే పలుకుతుంది. సహజసిద్ధంగా దొరుకడంతో వీటిలో పోషకాలు కూడా ఎక్కువగానే ఉంటాయి. బోడ కాకర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో కార్బోహైడ్రేట్, ప్రొటీన్, విటమిన్లు ఎక్కువగా ఉంటాయని దినిని పోషకాల గని అని కూడా అంటారు. బోడ కాకరకాయలు తింటే సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు చాలా తక్కువ అని వైద్యులు సూచిస్తున్నారు.

## రైతులకు యూరియా అందుబాటులో ఉంది

◆ డిఏఓ శ్రీనివాస్‌రావు ◆డీలర్లు కృత్రిమ కొరత సృష్టించొద్దు

నెల్లికుదురు,జులై 30, ప్రభాతవార్త



జిల్లాలో రైతులకు సరిపడినంతగా యూరియా నిల్వ ఉందని, ఫర్టిలైజర్‌షాపుల డీలర్లు కృత్రిమ కొరత సృష్టించొద్దని డిఏఓ శ్రీనివాస్‌రావు డీలర్లకు సూచించారు.బుధవారం మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ నిర్వహిస్తూ,స్టాక్ రిజిస్టర్‌తో పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....డీలర్లు తమతమ షాపుల ముందు ఫర్టిలైజర్ స్టాక్ బోర్డులను నిర్వహించాలని,ఎమ్మార్పి ధరలకే ఫర్టిలైజర్ విక్రయించాలని,లేని యెడల చట్టరీత్య కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.రైతులు అవ సరం మేరకే యూరియాను వాడుకోవాలని,అధికంగా యూరియాను వాడితే భూసారం దెబ్బతిని భవిష్యత్‌లో పంట దిగుబడి తగ్గుతుందన్నారు. మండలంలోని ఫర్టిలైజర్,ఆగ్రోస్,పిఏసిఎస్ విక్రయ సెంటర్లలో రైతుల పంటలకు సరిపడినంత యూరియా మండలంలో అందుబాటులో ఉందన్నారు.భూసారం తగ్గకుండా ఉండేందుకు నానో యూరియాను రైతులు వాడితే భూసారం నష్టం కాకుండా ఉంటుందని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎస్‌కె యాస్మీన్ తదితరులు పాల్గొన్నారు.

### ఎరువుల కృత్రిమ కొరత

## సృష్టిస్తే ఊరుకునేది లేదు

ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 30:

ఎరువుల దుకాణా దారులు, డీలర్లు యూరియాను ఎటువంటి కృత్రిమ కొరత సృష్టించరాదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీర శ్రీనివాసరావు అన్నారు మండలంలోని ఎరువుల దుకాణాలను ఏవో భూక్య మహేందర్ తో కలిసి ఆకస్మికంగా బుధవారం తనిఖీ చేసి రికార్డులను యూరియా నిలువలు ఎంత ఉన్నాయో పీఓఎస్ మిషన్ లో స్టాక్, భౌతిక స్టాక్ ఎంత ఉందో పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రైతులకు సరిపడినంత యూరియా నిల్వలు ఉన్నాయని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

### స్టెనో-టైపిస్టు ఉద్యోగానికి ధరఖాస్తు ఆహ్వానం

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై30,ప్రభాతవార్త:

జిల్లా న్యాయసేవాధికార సంస్థలో ఖాళీగా ఉన్న స్టెనో-టైపిస్టు నియామకానికి శాశ్వత ప్రాతిపదికన నియమించుటకు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మహ్మద్ అబ్దుల్ రఫీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పోస్టుకు డిగ్రీ షార్ట్ హాండ్ హయ్యర్ 120పదాలు, టైప్ హయ్యర్ గ్రేడ్ అర్హతలు ఉండాలన్నారు. ఈ నెల 30నుండి ఆగస్టు 13వరకు ధరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ధరఖాస్తులను పోస్ట్, కొరియర్ ద్వారా మాత్రమే స్వీకరించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు ఈ-కోర్ట్స్ మహబూబాబాద్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

## ఏటీసీలను సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ టౌన్,జూలై30,ప్రభాతవార్త:

ఆధునిక సాంకేతికతపై యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజి సెంటర్(ఏటీసీ)లను సద్విని యోగం చేసుకో వాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ తెలిపారు. బుధవారం జిల్లా సమీకృత భవనంలో అధనవు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పోతో కలసి సంబందిత ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన సెంటర్‌లో ఈ సంవత్సరం నుండి తరగతులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ ఎన్.బాబు, శిక్షణాధికారి ఎస్.ఉప్పలయ్య, సూపరింటెండెంట్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.